# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 21 | మార్చి | 2023 | పేజీలు : 15




## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) :** నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మికంగా తణిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్స్తో సరిపోల్చి పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలెటర్స్ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు.

# భక్తులకు అసౌకర్యాల్లేకుండా ఏర్పాట్లు చేయాలి

### – 30న వైభవోపేతంగా కళ్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం
### శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి పువ్వాడ సమీక్ష
### – కొనసాగుతున్న పనులను వివరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్) :** ఈ నెల 30వ తేదిన శ్రీరామ నవమి పురస్కరించుకుని భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఈసారి అంగరంగ వైభవంగా నిర్వించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రెండో అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేలాదిగా ,భక్తజన సందోహనం నడుమ వైభవోపేతంగా ఈనెల 30న జరిగే స్వామివారి కళ్యాణ ఉత్సవం కై భక్తులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయలో జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో ఆలయ అధికారులు, పోలీస్, పంచాయతిరాజ్, విద్యుత్, రవాణా, గ్రామ పంచాయతి, ఆర్టీసి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, ఫైర్, రెవెన్యూ, ఎండోమెంట్ సంభందిత శాఖల అధికారులు, ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 30న జరగనున్న రాములవారి కల్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం నేపథ్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ ను ఆయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.కళ్యాణ మహోత్సవంకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ వివరించారు. ఇప్పటి వరకు 200 క్వింటాల తలంబ్రాలు, ప్రతి ఒక్కరూ కళ్యాణం తిలకించేందుకు 6 భారీ ఎల్ సిడిలు, తెప్పోత్సవం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, 200 మంది స్విమ్మర్లు, 135 వివిధ రకాల బోట్స్, ఎక్కడికక్కడ తగు సిబ్బంది, సిబ్బంది వారి విధులకు అనుగుణంగా జాకెట్స్, 75 శాతం వసతి సౌకర్యాలు, పబ్లిక్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, 4 ఫైర్ ఇంజన్లు, సిగ్నల్ ఇబ్బంది లేకుండా క్షుణ్ణమైన సమాచారం కోసం 30 ప్రత్యేక హ్యాండ వాకి టాకీస్ తదితర ఎర్పాటు చేశామన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు డి పి ఆర్ ఓ అధ్వర్యంలో 25 సమాచార కేంద్రాలు ఎర్పాటు చేస్తామని, 2లో...



# రివ్యూ మీటింగ్‌ల వల్ల భద్రాచలం ప్రాంతానికి ఒరిగేది ఏమీ లేదు

### – శాసనసభ్యులు పొదెం వీరయ్య ఘాటు వ్యాఖ్యలు

**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్ ) :** శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం 2023 సంవత్సరానికి గాను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లు నిర్వహించడం వల్ల భద్రాద్రి రామునికి గాని భద్రాచలం ప్రాంత ప్రజలకు గాని ఒరిగేది ఏమీ లేదని,తెలంగాణ విభజన టైం లో భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అన్న సీఎం కేసీఆర్ భద్రాచలం రాముని, భద్రాచల ప్రాంత ప్రజలను 100 కోట్లు 1000 కోట్లు అని మాయమాటలతో మోసం చేశారని ఆయన విమర్శించారు. నేను ఎన్నో సార్లు అసెంబ్లీ సాక్షిగా ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి, భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరానని, కానీ జిల్లా మంత్రి గా ఉన్న పువ్వాడ 2లో...

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

- వాయిదాల పర్వంపై బీఆర్ఎస్ మండిపాటు
- విజయ్ చౌక్ లో నినాదాలు చేస్తూ ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎంపీల ధర్నా
- జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్
- ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న కేంద్రం
- ప్రతిపక్ష పాత్రనూ పోషిస్తున్న కేంద్రం
- ప్రతి పక్ష నాయకులపైకి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రం
- ప్రజలంతా కేంద్రం దుర్నీతిని గమనిస్తున్నారు
- కేంద్రానికి తగిన గుణపాఠం ఖాయం
- విజయ్ చౌక్ ధర్నాలో లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ధ్వజం

వివరాలు 2లో..

### ఖమ్మం మార్కెట్ అంతర్జాతీయ మార్కెట్ కి

# చిరునామాగా చేస్తాం..

### – తేజ రకం మిర్చికి రికార్డు స్థాయిల్లో ధరలు..
### – క్వింటాకు రూ.25,550
### – జెండా పాటలో పాల్గొన్న మంత్రి పువ్వాడ





**ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో) :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో తేజ రకం కొత్త మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఖమ్మం మార్కెట్ చరిత్రలో అత్యధికంగా క్వింటాల్ మిర్చికి రూ.25,550 పలకడం ఇదే ప్రథమం. ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ మార్కెట్ కు చిరునామాగా తీర్చిదిద్దుతామని చిల్లీస్ కు హబ్ గా చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్ నందు నిర్వహించిన జెండా పాటలో రవాణా శాఖ మంత్రి 2లో...

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

**– వాయిదాల పర్వంపై బీఆర్ఎస్ మండిపాటు**
**– విజయ్ చౌక్ లో నినాదాలు చేస్తూ ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎంపీల ధర్నా**
**– జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్**



**ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో)** : అదానీ – హిడెన్ బర్గ్ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బీఆర్ఎస్, విపక్ష పార్టీల ఆందోళనతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ ఇస్తున్న వాయిదా తీర్మాణాలను తిరస్కరిస్తూ ఉభయ సభలను వాయిదా వేసుకుంటూ పోతుండడం పట్ల సర్వత్రా నిరసన వెల్లువ కొనసాగుతోంది. కేంద్రం తీరుపై బీఆర్ఎస్ మండిపడుతోంది.అదానీ అంశంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ పార్లమెంట్ నుంచి నడుచుకుంటూ వెళ్లి విజయ్ చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మోదీ డౌన్ డౌన్... కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వం నశించాలి... అదానీ అంశంపై జేపీసీ వేయాలి.. ప్రజాస్వామ్య విలువలు కాపాడలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు పార్లమెంట్ ను తనంతట తానే వాయిదా వేసుకుంటూపోతూ మాట్లాడకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని ధ్వజమెత్తారు .స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇటువంటి పర్ణిస్థితిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులమంతా నిత్యం పార్లమెంట్ లోపల, బయట ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు శాంతియుతంగా ప్రజా ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆందోళన చేస్తున్నా కేంద్రం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ప్రజలకు జవాబు చెప్పకుండా మోహం చాటేస్తుండడం దారుణమన్నారు. పార్లమెంట్ లో అధికార పక్ష ఎంపీలే పార్లమెంట్ ను వాయిదా వేయాలని కోరుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ఆందోళనలను పట్టించుకోకుండా సభను వాయిదా వేస్తూ తానే ప్రతిపక్ష పాత్రను కూడా పోషిస్తున్న వింత పరిస్థితి పార్లమెంట్ లో ఉందని నామ పేర్కొన్నారు. ఒక వైపు దర్యాప్తు సంస్థలను ప్రతి పక్ష పార్టీల నాయకులపై ఉసి కొల్పుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబటారు. కేంద్రం దుర్నీతిని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని స్పష్టం చేశారు. అదానీ అంశంపై జేపీసీ వేయాలని పార్లమెంట్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతిపక్షాలను సభల్లో నోరు తెరవనీయకుండా సభలను వాయిదా వేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందన్నారు. కోట్లాది మంది ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎల్ఐసి , ఎస్బీఐ , తదితర బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో దాచుకున్నారని, ఇప్పుడు ప్రజల డబ్బుకు భద్రత కరువైందని, ఈ అంశంపై చర్చించాలని కోరుతూ నిత్యం వాయిదా తీర్మానాలు ఇస్తున్నా ప్రతి సారి తిరస్కరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా అదానీ –హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీనీ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి, వాస్తవాలు ప్రజల ముందుంచాలని నామ డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన శాస్తి చేయడం తథ్యమని నామ పేర్కొన్నారు. ఈ ధర్నాలో పార్టీ పార్లమెంటరీ నాయకులు కే.కేశవరావు, పార్టీ ఎంపీలంతా పాల్గొన్నారు. కాగా అదానీ అంశంపై సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ప్రతిపక్ష విపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జేపీసీకి డిమాండ్ చేయడంతో తొలుత సభలను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. మళ్ళీ 2 గంటలకు సభ సమావేశం కాగానే అదే పరిస్థితి తలెత్తడంతో ఉభయ సభలను మంగళవారానికి వాయిదా వేశారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ



**బోనకల్, మార్చి 20 (మనం న్యూస్)** : మండలంలో గార్లపాడు గ్రామంలో స్థల దాత కొచ్చర్ల తిరపయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు జానకిరామయ్య కోడలు ఇందిరమ్మ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి 2018లో విడుదలైన ఎన్ఆర్ఈజీఎస్ 16 లక్షల నిధులతో ఏర్పాటు చేసుకున్న గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ దారెల్లి నరసమ్మ తో కలిసి ప్రారంభించారు అనంతరం సర్పంచ్ దారెల్లి నరసమ్మ స్థలదాత కొచ్చర్ల జానకి రామయ్య మరియు ఉప సర్పంచ్ తాతా లక్ష్మీనారాయణకు సాలువలతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్ ఇన్చార్జి తహసిల్దార్ సంగు శ్వేత వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీ ముక్కుపాటి అప్పారావు ఉప సర్పంచ్ తాతా లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శి కాశి బోయిన నాగేశ్వరరావు వేణుగోపాల స్వామి చైర్మన్ తాత గోపయ్య పాలకవర్గం మరియు టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు స్థలదాత వారి కుటుంబ సభ్యులు కొచ్చర్ల కృష్ణ పావని గ్రామస్తులు తదితరులు అభినందించారు

## దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ



**తిరుమలాయపాలెం, మార్చి 20 (మనం న్యూస్)** : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కేంద్రంలో కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బస్ పాస్ క్యాంప్ ను మండల పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకీ మండల పరిషత్ అధ్యక్షులు బోడ మంగీలాల్ నాయక్ హాజరయి క్యాంప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమండలోనీ న వివిధ గ్రామాల నుండి అనేక మంది వికలాంగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన క్యాంప్ లో దాదాపు 90మందికి బస్ పాస్ అందించడం జరిగిందనీగతం లోఇచ్చిన బస్ పాస్ లు 6నెలలు గడువు ఉండేది కానీ ఈ సారి ఇచ్చిన బస్ పాస్ లు ఒక సంవత్సరం వరకు ఉపయోగించు కోవచ్చనీ, వికలాంగులు ఖమ్మం పట్టణానికి వెళ్ళడం ఇబ్బంది పెడుతున్నరనీ ఖమ్మం ఆర్టీసీ డిపో వారీ సహకారం తో క్యాంపు మండల పరిధిలో నిర్వహించామనీ గడువు తీరిన వారు తమ బస్ పాస్ లు రెన్యూవల్ చేసుకున్నారనీ,మరి కొందరికీ నూతన పాసును ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అలివేలు మంగ , సిసి లు బండ్ల నాగేశ్వరావు, రవి , వెంకన్న,కొండ బాలసావిత్రి ,,అనిత రేణుక ,సిబ్బంది దివ్యంగు లు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యాల్లేకుండా ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

అందులో వేదిక పూర్తి ఎం ఏ పి కళ్యాణం వివరాలు, సమయంతో కూడిన 25 వేలు కరపత్రలు ముద్రిస్తున్నామని, ప్రతి కేంద్రంలో వెయ్యి కరపత్రాలు ఉంచుతామని పేర్కొన్నారు.సీతారామ కళ్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సారి లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్వామివారి ప్రసాద లడ్డూలను అధిక సంఖ్యలో పెంచి, వవిరివిగా కౌంటర్ లను ఎర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు.సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక వసతి, మరుగుదొడ్లు, ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంగణాలు దూర ప్రాంతాలలో కాకుండా సాధ్యమైనంత దెగ్గరగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తుల కోరిక మేరకు తలంబ్రాలు విరివిగా అందుబాటులో ఉండేలా ఎక్కువ కేంద్రాలు ఎర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, కళ్యాణంకు వచ్చే భక్తులు వేసవి తాపానికి గుర్రై అనారోగ్యం పాలు కాకుండా బ్లీచింగ్ ను ఎప్పటికప్పుడు వెదజల్లుతు పరిశుభ్రత పాటిస్తూ, ఓ ఆర్ ఎస్ మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ ను అందుబాటులో ఉంచి ఉచితంగా అందించాలని అన్నారు.ప్రత్యక్షంగా స్వామి వారి కళ్యాణంను తిలకించేందుకు రాలేని వారికోసం వారధి గా ఉన్న మీడియా కు ప్రత్యేక విభాగంను ఎర్పాటు చేసి ప్రసార సదుపాయాలు కల్పించాలన్నారు. భక్తులు సులువుగా కల్యాణ ప్రాంగణంకు చేరుకునేలా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఎర్పాటు చేయాలన్నారు.తలంబ్రాల వద్ద తొక్కిసలాట లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కళ్యాణంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఉద్యోగికి వారి విధులు ముగించుకున్నాక ప్రత్యేకంగా తలంబ్రాలు అందజేయాలని ఆలయ ఈఓ ను మంత్రి పువ్వాడ అదేశించారు.అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలని, మంటలను ఆర్పే పరికరాలు, ఫైర్ ఎక్స్‌టింజర్‌లు అందుబాటులొ ఉంచుకోవాలన్నారు. ఆలయంలో కల్యాణ మంటపాలకు రంగులు అద్ది మెరుగులు దిద్దాలన్నారు.నిర్దేశించిన పనులన్నీ 28వ తేదీ కల్లా శ్రీరామ నవమి పనులు పూర్తచేయాలని, మిథిలా స్టేడియం స్వామివారి కళ్యాణ మండపం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న నేపథ్యంలో అవసరమైతే సీఆర్పీఎఫ్ బలగాలను వినియోగించుకోవాలని, వరంగల్, ఖమ్మం జిల్లా పోలీసులను కూడా వినియోగించుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , ఎమ్మెల్సీ తాతా మధు , ఎమ్మెల్యే పొడెం వీరయ్య , జెడ్ పి చైర్మన్ కొరం కనకయ్య , జిల్లా ఎస్పీ వినీత్ , అదనపు వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ రమాదేవి , వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## రివ్యూ మీటింగ్‌ల వల్ల

(మొదటి పేజీ తరువాయి)

అజయ్ గాని సీఎం కేసీఆర్ కానీ ఆ విషయంపై దృష్టి చారించకుండా భద్రాచలం ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా చేశారని అన్నారు. ఒకపక్క ఆలయానికి ఆదాయం లేక కళ్యాణానికి దాతల ద్వారా ఆర్థిక సహాయాన్ని కోరుతూ కరపత్రాలు వాల్ పోస్టర్లు వేస్తుంటే, సోమవారం నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా మంత్రిగా ఉన్న మీరు భద్రాచలం రాముని కళ్యాణానికి ఎంత మేరా గ్రాండ్ తీసుకురాగలిగారన్న విషయం గాని, భక్తులకు ఇబ్బందులు కలక్కుండా మీరు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి గానీ, కళ్యాణానికి విచ్చేసే భక్తులకు మీరు ఎన్ని రూములు కేటాయించారు. విషయాలపై చర్చలు జరగకుండా ఏదో టి, బిస్కెట్లు తాగడానికే రివ్యూ మీటింగ్లు పెట్టటం సరికాదని ఘాటుగా విమర్శించారు. మంత్రి పువ్వాడ అజయ్ ని కోరేది ఒక్కటే ,ఈసారి కళ్యాణానికైనా ముఖ్యమంత్రి హోదాలో సీఎం కేసీఆర్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే విధంగా మీరు ప్రయత్నం చేయాలని కోరారు. అంతేకాకుండా భద్రాచలం రామాలయానికి,భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధికి ఇస్తానన్న 100 , వరద సాయం 1000కోట్ల అభివృద్ధి నిధుల గురించి ఈ కళ్యాణానికి సీఎం కేసీఆర్ విచ్చేసి ఒక జీవోను ప్రభుత్వం నుంచి విడుదల చేసే విధంగా మీరు ప్రయత్నం చేస్తే బాగుంటుంది అని హితవుపలికారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన భద్రాచలం రామాలయాన్ని భద్రాచలం ప్రాంత అభివృద్ధికి పూనుకోకపోతే రాముని కోపానికి, భద్రాచలం ప్రాంత ప్రజల ఆక్రోసానికి బలి కావాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఖమ్మం మార్కెట్ అంతర్జాతీయ మార్కెట్‌కి....

(మొదటి పేజీ తరువాయి)

పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని జెండా పట్టి ధర నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వంలో ఖమ్మం మిర్చి మార్కెట్ లో రికార్డు స్థాయిలో ధర పలికింది అని పేర్కొన్నారు. కొన్ని క్వింటాలే కాదు...రైతులు పండించిన ప్రతి బస్తాలనూ కొనుగోలు చేస్తారన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం లాభసాటిగా మారిందని, మనం పండించే మిర్చి అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. ఖమ్మంలో చైనా దేశం మిర్చి కంపెనీలు ఖమ్మంలో ఎర్పాటు చేసి చైనా కి క్వాలిటీ మిర్చి ఎగుమతి చేస్తున్నామన్నారు. మిర్చి ఘట్ కంటే రైతుల మీద ప్రేమ ఎక్కువ అని, అందుకే రైతుల ప్రయోజనాలు ముఖ్యమని అన్నారు.

# ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్‌లో స్టేట్ టాపర్‌గా రెజొనెన్స్ విద్యార్థిని



**ఖమ్మం, మార్చి 20 (మనం న్యూస్)** : ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్స్ (అసోసియేటెడ్ విత్ తెఫ్) వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్‌లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని యం.సౌమ్యశ్రీ రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొంది, యస్.బి.ఐ.టి. కాలేజీలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో ఖమ్మం జిల్లా జడ్డి డాక్టర్ టి.శ్రీనివాసరావు గారిచే మెమోంటో మరియు స్టేట్ టాపర్ సర్టిఫికేట్‌లను స్వీకరించడం జరిగినది.ఈ సందర్భంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో అభినందన సభ ఏర్పాటు చేసి, స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు గారు మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన యం.సౌమ్యశ్రీని అభినందించి, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభ కనపరుస్తున్నారంటూ, విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ, అలవాట్లు, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందుతూనే సామాజిక స్పృహతో మేధావులుగా తీర్చిదిద్దబడాలని, ప్రతి విద్యార్థి న్యాయంగా, నీతిగా, నిజాయితీగా జీవించాలని తెలియజేస్తూ విద్యార్థులలో అమోఘమైన స్ఫూర్తిని నింపి వారిని ప్రేరేపిస్తూ వారి భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు గారు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులకు నష్టపరిహారం రూ. 60 లక్షలు ఇవ్వాలి



**మధిర, మార్చి 20 (మనం న్యూస్)**: మధిర మండల పరిధిలోని గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణంలో భాగంగా రైతులు తమ జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని దీనివల్ల రైతులు జీవనాధారాన్ని కోల్పోకుండా ప్రతిఎకరానికి 60 లక్షల రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం నాయకులు మందా సైదులు ఆధ్వర్యంలో సోమవారం బాధితు రైతులు ఆర్డీవో రవీంద్రనాథ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.




# టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

## బిజెపి నాయకులు జాడి దేవేంద్ర వరప్రసాద్ ఔదార్యం

**కరకగూడెం, మార్చి 20 (మనం న్యూస్)** : కరకగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో బిజెపి రాష్ట్ర నాయకులు జాడి దేవేంద్ర వరప్రసాద్ పదవ తరగతి చదువుతున్న పిల్లలకు పరీక్షా సామాగ్రి కిట్ అందజేశారు. మండలంలో ఉన్న 135 మంది పదవ తరగతి విద్యార్థులకు, 70 మంది 9వ తరగతి విద్యార్థులకు పెన్సిల్, స్కేలు పెన్ను, చాకుమర్, రబ్బర్, హాల్ టికెట్ పాకెట్ కవర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పదవ తరగతి పిల్లలు పాఠశాల మొదటి స్థానం నిలిస్తే 2000 రూపాయలు నగదు బహుమతి అందిస్తామని, మండల మొదటి ర్యాంకు సాధిస్తే 5000 రూపాయలు నగదు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా, కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్, భట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, స్కూల్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో)** : ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. ''గ్రీవెన్స్ డే'' సందర్భంగా జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. భూసమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆసరా, వికలాంగ పెన్షన్ల మంజూరు తదితర సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం కొత్త లింగాలకు చెందిన పర్సా ఈశ్వరమ్మ తాను 5 సంవత్సరాలుగా బోదకాలు వ్యాధితో బాధపడుతున్నాని ఏ పనిచేయాలేకపోవడంతో ఇళ్లు గడవడం కష్టంగా ఉందని తనకు బోదకాలు బాధితులకు అందించే ఆసరా పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు కొణిజర్ల మండలానికి చెందిన కొర్రా వెంకన్న తనకు సంవత్సరం క్రితం పక్షవాతం రావడం జరిగినదని కాళ్లు, చేతులు చచ్చుపడటం వల్లన ఏ పనిచేయలేని పరిస్థితితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని తనకు వికలాంగుల పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిండి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామంకు చెందిన రైతు కొత్త పల్లి కృష్ణారావు తనకు కలకొడిమలో సర్వేనెం.228/అ/1 నందు 38 కుంటల భూమి కలదని దానిని కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించడం జరిగినదని రిజిస్ట్రేషన్ చేయుటకు వెళ్ళగా భూమి ఆన్లైన్లో ఆసైన్డ్ ల్యాండ్గా చూపిస్తున్నదని, దానిని సరిచేయించి క్లియరెన్స్ ఇవ్వగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఒ.ఎస్.డి ధరణికి సూచించారు. సత్తుపల్లి మండలం జగన్నాధపురం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి కమిటీ సభ్యులు కిష్టారం ఓ.సి కొరకు సత్తుపల్లి మండలం, గిరిజన నిర్వాసిత గ్రామమైన జగన్నాధపురంలో భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలములు సేకరించినందున నిర్వాసితులకు కేటాయించిన ఆర్.అండ్.ఆర్ సెంటర్ నందు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంకు చెందిన కొమ్మినేని నాగేశ్వరరావు తనకు భీమవరం గ్రామ కంఠంలో4బూ26ఏ అనే నెంబర్ ఇల్లు కల్గియున్నానని, దానికి రోడ్డు విస్తరణలో స్థలం, ప్రహరీ గోడను కోల్పోవడం జరిగినదని, దానితో పాటు ఇంటి వద్ద 41 అడుగుల కల్వర్టు నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని దానివల్ల తనకు చాలా అసౌకర్యం కలుగుచున్నదని అట్టి కల్వర్టును 31 అడుగులకు సవరించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్.అండ్.బి శాఖ అధికారికి సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్కు చెందిన వికలాంగురాలు కూరపాటి రాంబాయి గత సోమవారం గ్రీవెన్స్లో తనకు ట్రైసైకిల్ మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తుతో వెంటనే ట్రైసైకిల్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్కు బొకె అందించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.





# విద్య మనిషి మనో నేత్రం

## – ప్రముఖ సంఘ సేవకర్త పుల్లంఖండ చంద్రశేఖర్

**మధిర, మార్చి 20 (మనం న్యూస్)**:నేటి సమాజంలో విద్య ద్వారానే విజ్ఞానం సాధించవచ్చని క్రమశిక్షణతో చదివితే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకులు పుల్లం కండ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను శేఖర్ సుమారు 40 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని తనకున్న దాంట్లో ఎంతో కొంత విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్, ఇన్చార్జి హెచ్ఎం సలీం, రిటైర్డ్ ఉద్యోగులు మురళి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మెచ్చాను సత్కరించిన సెర్ఫ్ ఉద్యోగులు

**దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్)** : సెర్ఫ్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జీ. వో విడుదల చేసినందుకు గాను దమ్మపేట మండల సెర్ఫ్ సిబ్బంది అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసమైన దమ్మపేట(మండలం), తాటిసుబ్బన్నగుడెం(గ్రామం),లో మర్యాధపుర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి యం నాగేశ్వరరావు,సి సి లు గారపాటి సత్యనారాయణ. జె. శ్రీనివాస్, యస్. శ్రీనివాస్, యం. చింతయ్య, గోళ్ల. వెంకటేశ్వరరావు, కె. చిట్టి పాల్గొన్నారు.

# భానుప్రసాద్‌ను కలిసిన మెచ్చా



**దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్)** : కొత్త గూడెంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించిన పార్టీ కార్యక్రమాలు మరియు పార్టీ శ్రేణుల సమన్వయ కమిటీ జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ టి. బాను ప్రసాద్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. వారి వెంట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు , నారం శేకర్,శ్రీను,రసూల్ ,మోహన్,బి.శ్రీను,రామ్,తదితరులు ఉన్నారు.

# అందత్వ నిర్మూలనే కంటి వెలుగు పథకం లక్ష్యం

## – కంటి వెలుగు పథకం ఎంతో ప్రతిష్టాత్మకం
## – కూనవరం సర్పంచ్ ఏనికి ప్రసాద్



**మణుగూరు, మార్చి 20 (మనం న్యూస్)** : కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలను సర్పంచ్ ఏనికి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూనవరం గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్నటు వంటి ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క కంటి వెలుగుపథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం రెండు నెలల వరకు కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, పీవీ కాలనీ ఏరియాలలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ఎంపీటీసీ ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ కంటి వెలుగు పథకం పేదలకు వరం లాంటిదని, కంటి పరీక్షలు చేయించుకొని కళ్ల అద్దాలుతీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీవీ కాలనీ ఎంపీటీసీ సభ్యురాలు మచ్చ సమ్మక్క, వార్డు మెంబర్లు బర్ల శ్వేతన్, సమ్మయ్య, వంక సూరయ్య, పివి కాలనీ ఏరియా హాస్పిటల్ డాక్టర్ డి వి ఎస్ దినేష్ కుమార్, కంటి డాక్టర్ దివ్య, ఆపరేటర్ ఎస్ కే సీమా, కూనవరం ఏఎన్ఎంలు లక్ష్మి,పగిడమ్మ, ఆశ కార్యకర్తలు వై నరసమ్మ, కె విజయ కుమారి, ఎం కృష్ణకుమారి, పీ సమ్మక్క, వి రమాదేవి,మణుగూరు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మడి వీరన్న బాబు, కూనవరం గ్రామపంచాయతీ బీసీ సంఘం అధ్యక్షులు బత్తులనాగేశ్వరరావు, కూనవరం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకా అర్జున్ రావు, లియాకత్, ముసా తదితరులు పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## – ప్యాకేజీ తీసుకొని లీకేజీ చేస్తున్న మంత్రి కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలి
## – బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర డిమాండ్
## – ప్రజలను ప్రక్కదోవ పట్టించేందుకు కేటీఆర్ బిజెపిపై ఆరోపణలు
## – జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు




**సత్తుపల్లి, మార్చి 20 (మనం న్యూస్)** : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, సోమవారం సత్తుపల్లి లోని తాహాశీల్దార్ కార్యాలయం నందు, సత్తుపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టిఎస్పీఎస్సి నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ల లీకేజీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు, సత్తుపల్లి మండల తాహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర మాట్లాడుతూ, టీఎస్పీఎస్సీ పూర్తిగా అవినీతిమయమై పోయిందని, బీఆర్ఎస్ మంత్రుల కబంధహస్తాలలో చెక్కుకొనిపోయిందని, ప్యాకేజీలు తీసుకొని లీకేజీ చేస్తున్న కెటి రామారావు ని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, అదే విధంగా సిట్టింగ్ జడ్జితో ఈ వ్యవహారాన్ని విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరైనటువంటి అభ్యర్థులందరికీ లక్ష రూపాయలు నష్టపరహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు, అనంతరం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ, టిఎస్పిఎస్సి పోటీపరీక్షల పేపర్ల లీకేజీ వెనక ప్రభుత్వ పెద్దల హస్తము ఉందనే అనుమానం కలుగుతుందని, కాబట్టి సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, ఏదైతే ప్రభుత్వం నియమించిన సి ట్ దర్యాప్తు సంస్థ తమకు, నమ్మకం ,విశ్వాసం లేదని ఇంతకుముందు సిట్ దర్యాప్తు సంస్థ నిర్వహించిన కేసులన్నీ బుట్ట దాఖలాలు అయ్యాయని, పోటీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, లీకేజీ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు బిజెపి అభ్యర్థి ఉన్నాడని అసత్య ప్రచారం చేస్తుందని, ఇది పూర్తిగా అసత్యమని, నిరుద్యోగులను ప్రజలను పక్కదారి పట్టించటం కోసం కేటి రామారావు ఈ విధంగా ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులను ఏమార్చడం కోసం వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందని కానీ వాటిని భర్తీ చేయటం బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టీఎస్పీఎస్సీ చైర్మన్ ను ప్రస్తుత అధికార యంత్రాంగాన్ని తొలగించి నీతివంతమైన అధికారులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి , వేంసూరు మండల అధ్యక్షులు పర్సా రాంబాబు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి , బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాలా నాగ సురేందర్ రెడ్డి , మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా , ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ నరేష్ , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్లమోతుల నాని బాబు , సత్తుపల్లి మండల కార్యదర్శి సాలి కృష్ణ స్వామి , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ సుభాని ,సీనియర్ నాయకులు చెక్కా మధుసూదన్ రావు , యువ నాయకులు తిరుపతి రావు ,భాస్కర్ ,నియోజకవర్గ విస్తారక్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎన్నికైన యజ్ఞతారెడ్డికి టీఎస్ యూటీఎఫ్ సన్మానం



**ఎర్రుపాలెం, మార్చి 20 (మనం న్యూస్):** ప్రపంచ స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైనటువంటి ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల యజ్ఞతారెడ్డి ని జమలాపురం రెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన యరమల శ్రీనివాస్ రెడ్డి నిర్మల దంపతుల కుమార్తె అయినటువంటి యజ్ఞతారెడ్డి ప్రపంచ కబడ్డీ పోటీలకు ఎన్నిక అవటం చాలా హర్షించ తగిన విషయమని గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఈ స్థాయికి ఎదగడం వారి తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని అలానే యజ్ఞతారెడ్డి పట్టుదల కారణమని వారు కొనియాడారు. ఆమె అనేక విజయం సాధించి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు నీలం అజయ్ కుమార్, నండ్రు వెంకటేశ్వరరావు ,బండారుపల్లి రాజారావు, పాల్గొన్నారు.

# తల్లాడ గ్రామసభకు జనం కరువు

## – హాజరుకాని స్థానిక ప్రజలు..
## – సమస్యలపై కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగిరెడ్డి నిలదీత



**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్):** మండల కేంద్రమైన తల్లాడ గ్రామపంచాయతీ గ్రామసభ అంటే స్థానిక ప్రజలు ఎవరూ కూడా హాజరు కాలేదు దీనికి కారణం నామమాత్రంగా కొనసాగే గ్రామ సభలలో సమస్యలు పరిష్కారం కావు అని గత రెండు సంవత్సరాల నుండి ప్రజలు హాజరు కావడం లేదు గ్రామపంచాయతీలో నిధులు కొరత ఉందని దానివల్ల పని చేయడానికి కుదరడం లేదు అని సర్పంచి తో పాటు పాలకమండలి కూడా గత రెండు సంవత్సరాలగా చెప్పుకుంటూనే వస్తూ ఉన్నారు సర్పంచి పదవీకాలం దగ్గర పడుతున్నప్పటికీ తల్లాడ పంచాయతీలో అభివృద్ధి ఏమీ జరగలేదని పంచాయతీలోని ప్రజలు బహిరంగనే చర్చించుకున్నారు నిధుల లేమితో గ్రామసభ చప్పగా కొనసాగింది. కనీసం పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు కూడా గైర్హాజరవ్వడంతో గ్రామసభ వెలవెలపోయింది. సీఎం కేసీఆర్ జిల్లాకు వచ్చినప్పుడు తల్లాడ మేజర్ పంచాయతీకి 10 కోట్లు ప్రకటిస్తున్నానని వాగ్దానం చేశారని, నేటివరకు ఆ నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామసభలో ప్రతిపాదనలు లేకుండానే నామమాత్రంగా కొనసాగింది. వివరాలు ప్రకారం.. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ సోమవారం తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు స్థానికులు కూడా పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో తూతూ మంత్రంగా సభను ముగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి పలు సమస్యలపై పాలక వర్గం దృష్టికి తీసుకువచ్చారు. తల్లాడలో సిసి రోడ్లు గుంతల పడి వర్షపు నీరు చేరుతున్నాయని, వాటికి మరమ్మత్తులు చేయాలని, అదేవిధంగా సిసిరోడ్లును నిర్మించాలని పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన 10 కోట్లతో గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఉమా ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# టీఎస్‌పిఎస్సీ పరీక్ష పేపర్ లీకేజ్ మంత్రి కేటీఆర్ హస్తం ఉంది

## – సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
## – బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పొన్నం బిక్షపతి

**మణుగూరు, మార్చి 20 (మనం న్యూస్)** : టీఎస్ పి ఎస్సీ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని మంత్రివర్గం నుండి తొలగించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పినపాక అసెంబ్లీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ మండల కేంద్రం మణుగూరు పట్టణంలో గల అంబేద్కర్ సెంటర్ నందు మూడు గంటల పాటు దీక్ష శిబిరం నిర్వహించారు. ఈ దీక్షా శిబిరానికి నియోజకవర్గ కన్వీనర్ పొన్నం బిక్షపతి . అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు .మరియు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి . హాజరైనారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ టీఎస్ పి ఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారంలో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హస్తం ఉన్నట్లు తెలిపారు కావున వెంటనే వారిని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి పరిధిలో ఉన్న సిట్ తో దర్యాప్తు చేస్తే ఫలితం తేలదని గతంలో అనుభవాలు చెబుతున్న దృష్ట్యా సిట్ కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు అదే మాదిరిగా నిరుద్యోగులు ఈ లీకేజీ వ్యవహారంలో మానసికంగా ఆర్థికంగా చాలా నష్టపోయినందున మానసికంగా బాధను తొలగించాలని అలాగే ఆర్థిక బాధను తొలగించేందుకు ప్రతినిరుద్యోగికి లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ . అశ్వాపురం మండల అధ్యక్షులు తాటిపాములయ్య . పినపాక మండల అధ్యక్షులు ధూళిపూడి శివప్రసాద్ .మరియు గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు .ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీంద్రనాథ్ , జిల్లా కార్యదర్శులు దంతులూరి రామకృష్ణంరాజు . శ్రీమతి సరస్వతి . జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి బీర రమేష్ . పల్లపు కిషోర్ పట్టా బిక్షపతి. సీనియర్ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు , కేసు పాక శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# సైబర్, సోషల్ మీడియా నేరాల కట్టడికి పటిష్టమైన చర్యలు...

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం, మార్చి 20 (మనం బ్యూరో):** సైబర్ నేరాలు, సోషల్ మీడియా నేరాల కట్టడికి జిల్లాలో సైబర్ ల్యాబ్స్‌ను పటిష్టం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడిన పోలీస్ కమిషనర్ ..సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కొంతమంది మోసగాళ్లు అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. లాటరీ మెయిల్స్, వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు, సెల్ ఫోన్ల లావాదేవీలపై కన్ను, భద్రతా పరమైన నేరాలపై గోప్యత, ఓటీపీ మోసాలు, ఆధార్ అనుసంధానం, బీమా సంస్థల పేరుతో మోసాలు, ప్రభుత్వ పథకాల పేర్లతో మోసాలు, బిట్ కాయిన్ మోసాలు, మహిళల పట్ల అసభ్య పదజాలంతో వ్యక్తిగత దూషణలు, మర్ఫెడ్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వంటి అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఈ మోసాలను నియంత్రించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ సెల్ ల్యాబ్స్ ను ఇప్పటికే ఏర్పాటు చేసి సైబర్ నేరాలుపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోందన్నారు.వీటికి ఫోరెన్సిక్ వర్క్ స్టేషన్, లాప్ టాప్, హై ఎండ్ కంప్యూటర్ వంటి ఆధునిక హార్డ్ వేర్ ను ద్వారా పటిష్టం చేసి నేరాలను కట్టడికి మరింత కృషి చేయాలని అన్నారు. విడతలవారీగా సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సోషల్ మీడియా నేరాల నియంత్రణపై సైబర్ నిపుణులతో మరింత శిక్షణ ఇస్తామని తెలిపారు. జిల్లా స్థాయి సిబ్బందికి నిపుణులు చేత సూచనలు సలహాలను అందిస్తూ కేసు దర్యాప్తులో ఉత్పన్న మయ్యే సమస్య లకు పరిష్కారాలు చూపు తామన్నారు.

**ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**

ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యఎస్. వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రివేన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులపై సిపి స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు,ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

# విద్యుత్ స్థంభం ఉంది....తీగలు ఎక్కడ..?

## – మాణిక్యారం వ్యవసాయ భూమిలో త్రీఫేస్ తీగలు మాయం
## – విద్యుత్ అధికారుల పనే : ఎంపిటిసి శివరాత్రి పార్వతి





**కారేపల్లి రూరల్, మార్చి 20 (మనం న్యూస్) :** సాధారణంగా విద్యుత్ పక్కన వాడకుండా పడవేసిన విద్యుత్ తీగలు దొంగలు ఎత్తుకెళ్ళటం జరుగుతుంది. ఇక్కడ స్థంభానికి ఉండి కొంతకాలం విద్యుత్ సరఫరా కలిగి ఉన్న విద్యుత్ తీగలు మాయమైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలోని హైస్కూల్ నుండి ఎర్రబోడు గ్రామంలోని చెరువు వరకు వ్యవసాయ భూములలో సుమారు 10సంవత్సరాల క్రితం త్రీఫేస్ విద్యుత్ లైన్ వేశారు. ఈలైన్ నుండి రైతులు తమ పోలాలకు విద్యుత్ సరఫరా చేసుకుంటూ తమ పంటపోలాల అవసరాలు తీర్చుకునే వారు. ఈ విద్యుత్ లైన్ ఆయా వ్యవసాయ ప్రాంతంలో ఉన్న సుబాబుల చెట్ల మధ్యలో నుండి వెళుతుంది. ఇటీవల సుబాబులు తీసివేయడంతొ విద్యుత్ తీగలు లేకుండా మెండిస్థంబాలు రైతులకు దర్శనమిచ్చాయి. ఈ విషయాన్ని మాణిక్యారం ఎంపిటిసి పరిధిలోని రూప్లాతండా, వడ్డెరగుంపు రైతులు సోమవారం ఎంపిటిసి శివరాత్రి పార్వతిఅచ్చయ్య దృష్టికి తీగలు మాయమైన విషయం తీసుకుని వచ్చారు. దీంతొ ఎంపిటిసి సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా మెండి విద్యుత్ స్థంబాలు దర్శనమిచ్చాయి. విద్యుత్ తీగలు కనిపించకపోవడం పట్ల విద్యుత్ అధికారుల హస్తం ఉందని ఎంపిటిసి ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా అవుతుంటే తీగలు దొంగలు తీసుకుని వెళ్ళే అవకాశం లేదని, సుమారు 20 స్థంభాలకు సంబంధించిన తీగలు మాయం కావడం పట్ల అధికారులు హస్తం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వ్యవసాయ పోలాల్లోకి స్థంబాలు వేయాలంటే రైతులు నిర్దేశించిన కొంత నగదు డిడి రూపంలొ చెల్లించాలి, ఈ నగదు అదికారులే తీసుకుని ఈ తీగలు అమ్ముకుని వేరే వాటికి మళ్ళించారా..? అనే అనుమానం వస్తుందన్నారు. జిల్లా అధికారుల స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

# 23న జన చైతన్య యాత్ర బహిరంగ సభ

## – సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు



**ఖమ్మం గాంధీచౌక్, మార్చి 20 (మనం న్యూస్):** ఈనెల 23న ఖమ్మం గాంధీచౌకిలో జరిగే జనచైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జన చైతన్య యాత్ర కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఈ నెల 23 వ తారీఖున గాంధీ చౌక్ లో జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరగబోతుంది ఈ బహిరంగ సభలో కార్యకర్తలు సానుభూతిపరులు కార్మిక వర్గాలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం, రంగు హనుమంత చారి, లకావత్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ల్యాప్‌టాప్ అందచేత



**కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** కారేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఎస్కే అనీస్‌కు కారేపల్లి జామామసీద్ కమిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ సోమవారం ల్యాప్‌టాప్ వితరణగా అందచేశారు. ఈ సందర్బంగా మసీద్‌లొ ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ గౌసుద్దీన్ మాట్లాడుతూ వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్‌లాల్ ఆదేశాలతొ సయ్యద్ జావీద్ సహకారంతొ ఈ ల్యాప్ టాప్ వితరణగా అందచేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి అనీస్ ఖమ్మంలొని ఒక ప్రైవేటు కళాశాలలొ ఎంబిఏ చదువుతున్నాడని, తన చదువులకు ఉపయోగపడే విధంగా ఉండేందుకు ఈకార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజాసేవలొ నితరంతరం ఉంటానని, ఇప్పటికే మసీద్ పెద్దల సహకారంతొ అనేక కార్యక్రమాలు చేపట్టానని, రాబోయు కాలంలొ సైతం ఇదే విధంగా ప్రజాసేవ కొనసాగిస్తానన్నారు. ఈకార్యక్రమంలొ ఖలీలుల్లాఖాన్, మహ్మద్ పాషా, మీరా, నసీర్, మున్వర్, జాకీర్, షబ్బీర్, ముస్తాక్, తోహిన్, కబీర్, అబ్దుల్ వాహేద్, జాఫర్ తదితరలు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగులు కేసీఆర్‌కు రుణపడి ఉంటారు



**కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్)** :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటారని ఐకెపి ఏపిఎం సురేంద్రబాబు అన్నారు. సోమవారం కారేపల్లి ఐకెపి కార్యాలయంలొ ముఖ్యంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా ఏపిఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వివిధ హోదాలలొ చాలీచాలని జీతాలతొ విధులు నిర్వహిస్తున్నామని, కేసిఆర్ నిర్ణయంతో అందరి కుటుంబాలలొ సంతోషం వెల్లివిరిసిందన్నారు. తమ చిరాకల కోరికను నెరవేర్చేందుకు కృషి చేసిన మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలొ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇరుప సుమాసిని, సెర్ఫ్ ఉద్యోగులు తుమ్మలపల్లి అనిల్, షేక్ సోందు, భూక్యా చైతన్య, బాలకృష్ణ, పగడాల పుష్ప, గౌసియా, రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం నిధులపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి



**కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** గ్రామాల అభివృద్ధి కొరకు 15వ ఆర్థిక సంఘం విడుదల చేసే నిధులకు సంబంధించి చేయాల్సిన పనులపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్ అన్నారు. సోమవారం కారేపల్లి ఎంపిడివో కార్యాలయంలో ఎంపిటిసిలతొ సమావేశం నిర్వహించారు. ఈందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి గ్రామాలలొ అభివృద్ధి నిధులపై ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలన్నారు. సుమారు 47లక్షల రూపాయల నిధులలొ త్రాగునీరు. పారిశుధ్యం ఇతర అభివృద్ది కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, తమ గ్రామాలలొ ఉన్నసమస్యలపై ఈ నిధులు నిబంధనల ప్రకారం వెచ్చించాలన్నారు. ఈకార్యక్రమంలొ జడ్‌పిటిసి వాంకుడోత్ జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**కరకగూడెం, మార్చి 20 (మనం న్యూస్):** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2009 –2010, సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆ సంవత్సరంలో పనిచేసిన ఉపాధ్యాయులు రామారావు, రమణ, అనురాధ, కృష్ణవేణి ,శారద సువర్ణ, ఉపాధ్యాయురాలకు సన్మానం చేశారు. రోజంతా ఆటపాటలతో ఆనందంగా గడుపుకొని అందరూ తమ కష్టసుఖాలు , సాధక బాధలు, వెళ్లబుచ్చుకొని వండుకున్న ఆహారాన్ని అందరూ భోంచేసి తమ ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు. భార్గవి, లావణ్య ,ఆజిత, శిరీష ,రజిత,రజిత ,నాగవేణి ,స్వప్న, శ్రీకాంత్, సంతోష్, నరేష్ ,మధు, నాగేష్, సాగర్, రాము కృష్ణ ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

# కోటమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాములునాయక్

**కారేపల్లి రూరల్, మార్చి 20 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సీతరాంపురం పంచాయతీ శాంతినగరం ఆశ్రమ పాఠశాల వద్ద ఉన్న కోటమైసమ్మ ఆలయ నిర్వాహకురాలు కొటమ్మ కు వైరాశాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ సోమవారం నివాళులు అర్పించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న కొటమ్మ ఆదివారం సాయంత్రం మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శాంతినగర్‌లోని కోటమ్మ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొటమ్మతో తనకు ఉన్న అనుభందం ఈనాటిది కాదని మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించే సమయంలో సైతం కొటమ్మ ఆలయాన్ని సందర్శించే వాడినని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపిపి మాళోత్ శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంపిటిసిలు ధారావత్ పాండ్యా నాయక్, బాణోత్ రమేష్, మూడ్ జ్యోతిమోహన్, భూక్యా సోనిజాంలా, సర్పంచులు బాణోత్ మారుసక్రు, మాలోత్ కిశోర్, భూక్యా రంగారావు, ఎట్టి రజనిరామారావు, బాణోత్ సంధ్యరాందాస్, నాయకులు ముత్యాల సత్యనారాయణ,



పర్సాపట్టాభిరామారావు, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, అజ్మీరా వీరన్న, సుడిగాలి బిక్షమయ్య, బాణోత్ సక్రు, బాణోత్ రూప్లా, సోసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, ఇల్లందు ఏఎంసి డైరెక్టర్ వాకుండోత్ నరేష్, మండల మీడియా కన్వీనర్ భూక్యా రాంకిశోర్, మండల యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హరు, ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, మైనార్టి నాయకులు షేక్ గౌస్ పాషా, బాణోత్ వీరన్న, జాలా సాంబ, ఆంగోత్ మత్రు, జూపల్లి రాము, తొగరు శ్రీను పాల్గొన్నారు.

# పరీక్ష పేపర్ లీకేజీలో ఉన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలి : బిజెపి

**మధిర, మార్చి 20 (మనం న్యూస్):** మధిరలో టీపీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో సంబంధిత వ్యక్తులను శిక్షించాలని నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ కేంద్రాల్లో నిరసన దీక్ష నిర్వహిస్తున్న సందర్భంలో మధిర బిజెపి కార్యాలయం నందు నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ దీక్షను నిర్వహిస్తున్నట్టు వారు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను పీడిస్తూ అవినీతి కుటుంబ పాలనతో ఈ 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను దోచుకుంటూ రైతులు ఉద్యోగులు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి పేపర్ లీకేజీ కి సంబంధించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లీకేజీ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు,లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి



చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు ,పట్టణ మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాపట్ల రమేష్ గుండా చంద్రశేఖర్ రెడ్డి ముఖపాటి శ్రీనివాసరావు,దళిత మోర్చా జిల్లా కార్యదర్శి, దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా నాయకులు మర్శకట్ల స్వర్ణాకర్ మండల ఉపాధ్యక్షులు పెరుమలపల్లి మోహన్ రావు మాదిరాజు సాయిరాం, ఓబీసీ అధ్యక్షులు, గరిడేపల్లి వేణు,సంపసాల వెంకటనారాయణ,ఎస్ కే జానీ మియా, ధనుంజయ శర్మ, మిరియాల వెంకటేశ్వరరావు, మల్లెల మోహన్రావు, రాము గౌడ్, కర్నాటి హనుమంతరావు,మేడిది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ న్యూట్రిషన్ కిట్ పంపిణి చేసిన ఎంపీపీ రేగా కాళిక

**కరకగూడెం, మార్చి 20 (మనం న్యూస్) :** కేజీబీవి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి కుమారస్వామి, ఆధ్వర్యంలో ఎంపీపీ రేగా కాళికా, భట్టుపల్లి సర్పంచ్ తొలేం నాగేశ్వరావు, ఆయుష్ హెల్త్



కిట్, రాగి లడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మానసిక ఒత్తిడిని తగ్గించి జ్ఞాపకశక్తిని పెంచేందుకు ప్రభుత్వ ఆయుష్ విభాగ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్లు, విద్యార్థులందరికీ రాగి లడ్డూ పంపిణీ చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య అధికారి కుమారస్వామి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు ప్రాచీన ఆయుర్వేదం దాని ఆవశ్యకతను పిల్లలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. పిల్లలకు ఆయుర్వేద వైద్యం పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ కుమార్ స్వామి, ఎంఎన్ఓ శ్రీనివాసరావు, నాగేష్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదింటి ప్రజలకు వరం

## – బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు

**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేద ఇంటి ప్రజలకు ఒక వరం లాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, జెడ్పిటిసి కొమరం హనుమంతు అన్నారు.ఈ సందర్భంగా మంజూరైన



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుమండల పరిధిలోని మర్కోడు గ్రామనికి చెందిన తాళ్లపల్లి ధనలక్ష్మి 60,000 చెక్కును కీసరి బక్కయ్య 46000 రు సుద్ధరేవు గ్రామానికి చెందిన కొమరం రామనాథం 30000 రుల చెక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనునిత్యం ప్రజల అభివృద్ధి సంక్షేమంమే కై తపిస్తూ రాష్ట్రంలోనీ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగానే ఈ సీఎం రిలీఫ్ చెక్కుల ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, వేమూరి రవి, సాయి, సమ్మయ్య, సత్యం, చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులను తక్షణమే పెంచాలి

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు డిమాండ్

**నేలకొండపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తగ్గించిన ఉపాధి నిధులను తక్షణమే పెంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు డిమాండ్ చేశారు. బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా




సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలు జయప్రదం కోరుతూ ముద్రించిన పోస్టర్లను సోమవారం మండలంలోని చెన్నారం గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకే బడ్జెట్లో నిధులు తగ్గించిందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు వ్యవసాయ రంగం నుండి రైతును దూరం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అందులో భాగంగానే ఎరువులపై సబ్సిడీలను తగ్గించిందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెట్రోలు, డీజిల్, వంటగ్యాసు ధరలను అడ్డగోలుగా పెంచి సామాన్య ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రలు ఈనెల 25న నేలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకుంటున్న సందర్భంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మేధావులు, అభ్యుదయవాదులు, కవులు, కళాకారులు, రచయితలు అన్ని రంగాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.కె మదర్ తిరుమలి గంజికుంట్ల జగన్నాథం ఎస్ కే యూసుఫ్ మియా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతును ఆదుకోండి

## ఎకరాకు రూ. 50వేల పరిహారం ఇప్పించండి

## కలెక్టర్‌కు వామపక్ష రైతు సంఘాల విజ్ఞప్తి

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్) :** అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎకరా మొక్కజొన్నకు రూ. 50 వేల పరిహారం ఇప్పించాలని వామపక్ష రైతు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు సోమవారం కలెక్టర్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మంజిల్లాలో దాదాపు 90 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని ఇంకో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు పూర్తిగా నష్టపోయారని వారు తెలిపారు. ఎకరాకు రూ. 40 వేల నుంచి రూ.50 వేల పెట్టుబడి అయిందని ఇందులో కౌలు రైతులు ముందస్తు



కౌలు చెల్లించి పంటలను సాగు చేశారని వారు తెలిపారు. జిల్లాలో మొత్తం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించేలా సిఫారసు చేయాలని కోరారు. వడగండ్ల వాన, ఈదురు గాలులు రైతాంగాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీశాయని, రైతులు అప్పుల పాలయ్యారని ఈ సందర్భంగా వామపక్షాల నేతలు కలెక్టర్ విపి గౌతమ్కు వివరించారు. ఖమ్మంజిల్లాలో రైతాంగం పరిస్థితి ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ వామపక్ష నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నేతలు జమ్ముల జితేందర్రెడ్డి, బానోత్ రాంకోటి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, బానోత్ భరత్, తాతా భాస్కర్రావు, ఎస్కె మీరా, చింతనిప్పు చలపతి, పాశం అప్పారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో 10 రోజుల అగ్రి ఇంటర్న్ షిప్ ప్రారంభం

**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 20(మనం న్యూస్) :** ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవసాయ రంగానికి సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఫలితాల అన్వేషణ కోసం 10 రోజుల పాటు స్వేచ్ఛ తెలంగాణ ఫౌండేషన్ వారి సౌజన్యంతో అగ్రి ఇంటర్న్ షిప్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ భారత దేశం వ్యవసాయ ఆధారిత దేశమని,ఈరంగంలో వ్యవసాయ దారులు అవగాహన లేమితో విచ్చల విడి గా పురుగు మందుల వాడకం, అనవసరపు ఖర్చుల ద్వారా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ విషయాన్ని తాను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు తెలుసుకున్నానని తెలిపారు.ఈ ఇంటర్న్ షిప్ ద్వారా వారికి సరైన పంటల ఎంపిక, పంటల నాణ్యత పరిశీలన అనవసర పురుగు మందుల వాడకం తగ్గించడం, మెరుగైన మద్దతు ధర లభించేలా ప్రోత్సహించడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రీ మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులే వారి ఇంటర్న్ షిప్ లు నిర్ణయించుకొని చేసేవారని తెలిపారు.ఇప్పటి ఈ సామాజిక ఇంటర్న్ షిప్ అయిన



అగ్రిటెక్ ఇంటర్న్ షిప్ బాధ్యత ను కళాశాల తీసుకోవడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానా తో పాటు సామాజిక బాధ్యత పెంపొందే విదంగా ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలను తమ కళాశాల లో మరిన్ని నిర్వహించాలని ఫౌండేషన్ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, అకడమిక్ డైరెక్టర్లు డా. ఎవివి శివ ప్రసాద్ ,జి. ప్రవీణ్ కుమార్,డా.జి. సుభాష్ చందర్,డా. జె . రవీంద్ర బాబు,టి.పి. ఒ లు ఎన్.సవిత, ఎ. మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# కరోనా కార్టూన్ల బుక్ ఆవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 20 (మనం న్యూస్) :** కరోనా వైరస్ దాని వలన మనిషి ఎదుర్కొన్న అనుభవాలు తీసుకున్న,ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర విషయాలను గూర్చి నాడు తనదైన రీతిలో ప్రతి రోజు తన కార్టూన్ కళా ద్వారా వ్యంగ్య చిత్రా మాళికలతో కరోనా కార్టున్లతో ఖమ్మంజిల్లా ఖజానా ఉపసంచాలకులు శ్రీ వెంటపల్లి సత్యనారాయణ రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ప్రపంచంలోని మానవాళి జీవితాలని అతలాకుతలం చేసేందుకు గత శతాబ్దంలో వచ్చిన స్పానిష్ ఫ్లూలా మన కాలంలో వచ్చిన కరోనా వైరస్ మన జీవితాలని ఎంతలా కుదిపేసిందో మనందరికీ తెలుసు. ఇప్పటికీ దాని ప్రభావంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మానవ జీవితాలపై ఎంతో ప్రభావం చూపిస్తున్న ఈ కరోనా వైరస్ దాని వలన మనిషి ఎదుర్కొన్న అనుభవాలు తీసుకున్న,ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలను గూర్చి నాడు తనదైన రీతిలో ప్రతి రోజు తన కార్టూన్ కళ ద్వారా వ్యంగ్య చిత్రాల మాళికను రూపొందించిన వెంటపల్లి సత్యనారాయణ వీటి ద్వారా నాడు నార్వే దేశం నిర్వహించిన అంతర్ జాతీయ కార్టూన్ పోటీలో ఇంటర్ నేషనల్ బెస్ట్ కార్టునిస్టు అవార్డు అందుకొని నేడు తన కార్టూన్లతో కరోనా కార్టూన్ల పేరుతో బుక్



ఆవిష్కరిచుకోవడం అభినందించదగ్గ విషయని, జిల్లా ఖజానా ఉపసంచాలకులుగా ఎంతో భాధ్యతాయుత వృత్తిలో వుంటూ, చిత్రకళ పై వేంటపల్లి సత్యనారాయణ చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ అభినందించారు. తన చిత్రాలను ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో సైతం ప్రదర్శించేలా చూడాలని వారు కొరారు.ఈ కార్యక్రమములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో గల వివిధ శాఖల జిల్లా అధికారులు సమక్షములో జిల్లా కలెక్టర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమములో టీటీఅండ్ జీఎస్ఏ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ మోదుగు వేలాద్రి, ఏటీఓలు ప్రసన్న కుమార్, కృష్ణకుమారి, విజయ్ కుమార్, ఎస్టీఓలు సాగర్, మంజుల, శారద, తదితరులు పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరము జిల్లా అధికారులకు కార్టూన్ బుక్లను పంపిణీ చేశారు.

# పాలన వైఫల్యాలు తెలియచెప్పేందుకే.. బహిరంగ సభ..

**- వైరా సభకు రానున్న రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు..**

**- రేణుక చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించే సభను జయప్రదం చేయండి..**

**- టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్**

**వైరా, మార్చి 20 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలన వైఫల్యాలు నియంతృత్వ పోకడ ప్రజల సొమ్ము దోపిడీ వంటి వివరాలు ప్రజలకు తెలియజెప్పేందుకు వైరాలో ఈనెల 26న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్ పేర్కొన్నారు వైరాలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బహిరంగ సభ నిర్వహణకు సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్ టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు సూరంపల్లి రామారావు తో పాటు పలువురు నాయకులు పాల్గొని బహిరంగ సభ కు జన సమీకరణ తో పాటు పలు అంశాలపై సమీక్ష చేశారు అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత్ జోడు రాహుల్ గాంధీ పాదయాత్రకు అనుబంధంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి సూచనల మేరకు వైరాలో ఈనెల 26న వైరాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ సభకు కాంగ్రెస్ నేతలు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావుఠాక్రే,టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ,ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, నదీమ్ జావేద్ తోపాటు ముఖ్య నేతలు హాజరవుతున్నారనివారు తెలిపారు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు ఈ బహిరంగ సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన



కార్యదర్శి. పగడాల మంజుల.నున్న రామకృష్ణ. సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. రామ సహాయం మాధవ రెడ్డి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య దాల్సింగ్ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. మద్ది శ్రీనివాస్ రెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి.ఖమ్మం నగర కార్పొరేటర్. ఎండి ముస్తఫా,తలారి చంద్ర ప్రకాష్ కారేపల్లి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్. ధరావత్ బద్రు నాయక్. టీపీసీసీ సభ్యులు,మాలోత్ మంగీలాల్. . వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు. కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, ఐ ఎన్ టి సి జిల్లా కార్యదర్శి పాలెం భాస్కర్. ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షుడు. గుత్తికొండ వీరబాబు. కట్ల సాయికిరణ్, రేచర్ల పుల్లయ్య కట్ల.శ్రీకాంత్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నాయకులు. . , దివ్వేల కృష్ణయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సెయింట్ జోసఫ్ కో కథెడ్రల్ చర్చిలో పునీత జోజప్ప పండగ

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలో గుట్టల బజార్ సెయింట్ జోసఫ్ కో కథెడ్రల్ రోమన్ కతోలిక దేవాలయం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా దివ్య పూజా బలిని మహా ఘనత వహించిన



బిషప్ శ్రీశ్రీశ్రీ రాయరాల విజయకుమార్ శ్రీకాకుళం మేత్రాణులు ముఖ్యఅతిథిగా పాల్గొని సమర్పించారు . ఏసుక్రీస్తు ప్రభువు పాపులను రక్షించడానికి ఈ లోకమునకు వచ్చాడని , ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల ప్రేమనురాగాలను పంచుతూ ప్రభువు చూపించిన మార్గంలో నడవాలని అన్నారు . ఈ భూమ్మీద మనం చేసే ప్రతి ఒక్క పనికి పరలోకము నందు బాధ్యత వహించక తప్పదని పేర్కొన్నారు . తమ తప్పులను ఒప్పుకొని సక్రమ మార్గంలో నడుస్తూ నీపద్ధత , నిజాయితీతో ఉన్నవారికి పరలోకము తలుపులు ఎప్పుడు తెరుసుకుని ఉంటాయని ప్రసంగించారు . అనంతరం ముగ్గురు గురువులు రెవ.ఫాదర్ కొర్లపాటి జోజి , రెవ.ఫాదర్ గుండా జ్యానేస్ , రెవ.ఫాదర్ నరిశెట్టి గోవా శౌరయ్యా లను ఘనంగా శాలవలతో సత్కరించారు . ఈ వేడుకలకు విచారణ గురువైన ఫాదర్ లాజరు తాళ్ళ అధ్యక్షత వహించగా ఖమ్మం మైత్రాసనంలో ఉన్న వివిధ సంఘాల ఫాదర్లు , దేవాలయ కమిటీ సభ్యులు , ఇతర సంఘాల సభ్యులు మరియు విశ్వాసులు పాల్గొన్నారు .

# లకారం ట్యాంక్ బండ పై తానూనాయక్ 73వ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్) :** నగరంలోని మమత హాస్పిటల్ రోడ్డు లకారం ట్యాంక్ బండ పై వీర తెలంగాణ పోరాట వీరత్వానికే నిలువెత్తు రూపమైన తానూనాయక్ 73వ వర్ధంతి వేడుకలను సేవలాల్ సేన రాష్ట్ర రైతు



సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధిపత్యం , అహంకారం , దుర్మార్గం రాజ్యమేలిన దొరల గడిలను కూల్చి గోడల్ని సైతం బద్దలు కొట్టిన మహోన్నత పోరాటయోధుడు , విప్లవ వీరుడు కామ్రేడ్ తానునాయక్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఆ కాలంలో ఆయన చేసిన పోరాటమే ఆదివాస గిరిజనులకు కొంత మోక్షం లభించిందని అన్నారు . తెలంగాణ మట్టిలో వికసించిన ఆణిముత్యం అని కొనియాడారు .జాటోత్ తానునాయక్ విగ్రహాన్ని లకారం ట్యాంక్ బండ్లపై ప్రతిష్టించుకుందామని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు సురేష్ నాయక్ , తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి బోడ వీరన్న , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీల భాయ్ , ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాత్రం నాయక్ , మహిళా ఉపాధ్యక్షురాలు బానోత్ బేబీ , జ్యోతి బాయ్ , రాణి బాయ్ , తెలంగాణ గిరిజన సమ్మెకు ఖమ్మం టౌన్ ఉపాధ్యక్షులు భూక్య రామకృష్ణ , బహుజన కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోడగంటి రాంబాబు , సేవాలాల్ సేన పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గూగులోత్ నెహ్రూ నాయక్ , తిరుమల పాలెం అధ్యక్షులు రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు .



# రజబ్‌ఆలీ నగర్‌లో ఇంటింటికి టిడిపి

**రఘునాధఫాలెం, మార్చి 20(మనం న్యూస్) :** మండలంలోని రజబు అలీ నగర్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా కూరపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే గ్రామాలలో పేద ప్రజలందరికీ కూడు గూడు గుడ్డ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు దే నన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధిని సాధించిందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య ఖమ్మం నగర కోఆర్డినేటర్ వడ్డెం విజయ్, ఎర్నం జేమ్స్ రఘునాథపాలెం మండల కోఆర్డినేటర్ కటిక నారాయణ పాలెపు సత్యనారాయణ బానోత్ కొండలు బోడ శివ గ్రామ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# వినూత్న సాహిత్య ప్రక్రియల్లో విశేష కృషి

## –పద్య కవులు రమణమూర్తి, మల్లికార్జునరావు లకు తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్

## – అందచేసిన సంస్థ జాతీయ అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి



**సత్తుపల్లి టౌన్, మార్చి 20 (మనం న్యూస్):** ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అన్న నానుడి మనకు తెలిసిందే. కానీ ఆర్వీ.రమణమూర్తి, పివియస్. మల్లికార్జునరావులు మాత్రం ప్రత్యేకతను సంతరించుకున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వీరు విద్యార్థులుగా మారి పద్య రచన మెలకువలు స్వీయ కృషితో నేర్చుకున్నారు.పద్యంపై పట్టు సాధించారు. పద్యాలలో సమస్యా పూరణలు చేస్తూనే వీరిరువురూ 108 సమస్యలు పద్య పాదాలుగా కూర్చుకొన్నారు.వీటిని చెరొక 108 పద్యాలుగా రెండు శతకాలుగా రాశారు.సోమవారం స్థానిక జేవియర్ డిగ్రీ కళాశాలలో రెండు శతకాల పద్య పఠనం కావించి సభికుల మన్ననలు పొందారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికారడ్స్ జాతీయ అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి వీరి శతక పద్య రచనలో వినూత్నాన్ని గుర్తిస్తూ అవార్డులను అంద చేసారు.



అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథి ప్రసంగం చేస్తూ ఉద్యోగ విరమణ వృత్తికే కానీ అభిరుచులకు కాదని ఈ పద్య కవులు నిరూపించారనీ అన్నారు.డిగ్రీ కళాశాల విద్యార్థులు మాతృభాషను ఒక సబ్జక్టుగా కాకుండా ఆసక్తితో చదువాలని సూచించారు. సమస్యాపూరణలోని చమత్కారాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.తాను సత్తుపల్లి సృజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు.

### పద్య కవులకు తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికారడ్స్ అవార్డుల అందచేత

ఇరువురు పద్య కవులు రమణమూర్తి,మల్లికార్జునరావులు స్వయంగా 108 సమస్యలను పద్య పాదాలుగా కూర్చుకొని చెరొక శతకాన్ని రాసి,ఒకే వేదికపై జంటగా పద్య పఠనం చేయడం ఒక వినూత్న సాహిత్య ప్రక్రియగా తెలుగు బుక్ ఆఫ్ రికారడ్స్ గుర్తించి సోమవారం అవార్డులను అంద చేసింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్లు శ్రీనివాసరావు,మాల్యాద్రితో పాటు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### స్వచ్ఛంద సంస్థల సత్కారం

ఈ కార్యక్రమం సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో జరుగగా అవార్డులు ఇచ్చిన తర్వాత పద్య కవులను సృజన తరపున రామకృష్ణ, గట్టెవాసు,మధుసూదన రాజు, నాగేశ్వరరావు,గురుజ్యోతి,లైవ్ ,జాగృతి,నవచైతన్య,విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున చిత్తలూరి ప్రసాద్ ,సాగర్ ,కిషోర్ రెడ్డి,గాదె నర్సింహారెడ్డి,చెంచిరెడ్డి,కేశవరెడ్డి,బద్రుద్దీన్ ,ప్రకాశరావులు శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు. తెలుగు బుక్ ఆఫ్ రికారడ్స్ సంస్థ జాతీయ అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి, డైరక్టర్లు శ్రీనివాసరావు,మాల్యాద్రి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు,తెలుగు ఉపన్యాసకురాలు డా.మాధురిని సత్కరించారు.

# విద్యుత్ షాక్‌తో లారీ డ్రైవర్ మృతి



**సత్తుపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం మొక్కజొన్నలు ను తరలించేటందుకు ఏపీ పి వై 4949 చెందిన లారీ డ్రైవర్ ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రకాష్ నగర్ చెందిన వాసి అయిన వల్లెపు పవన్ కుమార్ 19, తండ్రి వల్లపు బాలం కు చెందిన లారీ ని మొక్కజొన్నలు తరలించేందుకు సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి రాగా మొక్కజొన్నల లోడు కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతం వెళ్లే క్రమం లో మార్గమధ్యంలో 33/11 విద్యుత్ తీగలను గమనించక పోవడంతో విద్యుత్ తీగలు లారీ తగలడంతో లారీకి విద్యుత్ సరఫరా అవ్వటంతో షాక్ గురి అయి మృతి చెందినట్లు, ఈ సంఘటన పై తండ్రి వల్లపు బాలం ఫిర్యాదు మేరకు స్థానిక ఏఎస్ఐ జయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,..

# ఏప్రిల్ 3,4 తేదీలలో హలో బిసి చలో ఢిల్లీ

## ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిండిప్రోలు రామమూర్తి



**సత్తుపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** సత్తుపల్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం జిల్లా ప్రచార కార్యదర్శి రాజబోయిన ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ, జనాభాలో సగానికి పైన ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజ్యాధికారంలో వాటా దక్కటం లేదని పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో చలో ఢిల్లీ ఏప్రిల్ 3.4 వ తేదీలలో పార్లమెంటు ముట్టడి ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బీసీ కుల గణన చేయాలని ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని, ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బీసీలకే ఎందుకని ఎత్తివేయాలని బీసీ సమస్యలు సాధించుకునే వరకు ఉద్యమం ఆగదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంట్లో బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం అనంతరం సత్తుపల్లిలోని వివిధ బిసి నాయకులని కలిసి పరామర్శించారు, మరికంటి కృష్ణ కాలుఫ్యాక్చర్ వేలు తీసేసిన అతనికి సంఘం తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగింది పంతంగి వెంకటేశ్వరరావు కాలు విరిగిన అతనికి ఆర్థిక సహాయం అందించారు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పంతంగి సాంబశివరావు ,ని సంఘం తరపున సన్మానం చేశారు, పాలకొల్లు శ్రీనివాస్ కాలు ప్యాక్చర్ అయింది అతన్ని కూడా పరామర్శించి సూర్య పత్రిక విలేఖరి శ్రీకాంత్ ని సంఘం తరపున సన్మానించారు, వంట్ల సత్యనారాయణ , దశదినకర్మలో పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రాజబోయిన ప్రసాదరావు ,జిల్లా కార్యదర్శి ఏలూరు రవి, వేముల వెంకటేష్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ,నిమ్మగడ్డ శ్రీనివాస్ రజక సంఘం మండల అధ్యక్షులు ,రజక సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ రాము జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల వెంకటాచారి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి గద్దె వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు......

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## – సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి ఎండి గౌస్ డిమాండ్



**మణుగూరు, మార్చి 20 (మనం న్యూస్) :** ఇటీవల కురిసిన అకాల వర్షానికి మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన అనేక మంది రైతులు తీవ్రంగా నష్టాల పాలయ్యారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ మణుగూరు–అశ్వాపురం సంయుక్త మండలాల కార్యదర్శి ఎం డి గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం అశ్వాపురం మండలంలోని గోపాలపురం గ్రామ మిర్చి రైతుల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్ల వాన మిర్చి రైతులను తీవ్రంగా దెబ్బతీసాయని కాయ రంగు మారడంతో పంటకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు కన్నీరే మిగిలిందని ఆయన వాపోయారు. అకాల వర్షం మిర్చి రైతులకు అపార నష్టాన్ని కలిగించిందని భారీ వర్షాలతో మిర్చి రైతులు కుదేలయ్యారని ఆయన తీవ్రంగా కలత చెందారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కే జీవన్, లక్ష్మారెడ్డి,సీతారాములు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

## నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్

**నేలకొండపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం సర్పంచ్ రాయపూడి నవీన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. 10 కోట్ల రూపాయల నిధులతో గ్రామంలోని సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, గ్రంథాలయ నిర్మాణం, భక్త రామదాసు ధ్యాన మందిరం ఆధునీకరణ ఖమ్మం రోడ్ లో నూతన బస్టాండ్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అఖిలపక్ష పార్టీ నాయకుల సూచనల మేరకు గ్రామంలో పారిశుధ్య చర్యలు తక్షణమే చేపడతామని, గ్రామంలోని ప్రభుత్వ భూములను గుర్తించి గ్రామపంచాయతీ అవసరాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన 10 కోట్ల రూపాయలలో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గ్రామంలోని ప్రధాన సెంటర్లో తోపుడు బండ్లు, చిల్లర దుకాణాల నుండి ప్రయాణికులకు పరిసర ప్రాంతం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ప్రధాన సెంటర్లో రోడ్డు ప్రమాదాల నివారణకు గాను స్థానిక పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, పంచాయతీ ఈవో దేవేందర్, పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మైస శంకర్, మన్నె కృష్ణారావు, కె.వి చారి, ఉన్నం వెంకయ్య, పగిడికత్తుల రామదాసు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**సత్తుపల్లి టౌన్, మార్చి 20 (మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు , ఆత్మ కమిటీ చైర్మన్ వనమవాసు , బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్ కే రఫీ , కార్యదర్శి అంకం రాజు , 12 వ వార్డు కౌన్సిలర్ సలీమా గఫార్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం



పినపాక, మార్చి 20 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ ప్రధాన కూడలి నందు టీ ఎస్ పి ఎస్ సి పేపర్ లీకేజీ ఘటనని నిరసిస్తూ కేటీఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేసి నిరసనతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....టీ ఎస్ పి ఎస్ సి టౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని తెలంగాణ వచ్చాక ప్రభుత్వం నిర్వహించిన అన్ని పరీక్షలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని తెలిపారు.తల్లి సోనియమ్మ రాజకీయాలకు అతీతంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కేసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక తల్లడిల్లుతున్నారని వెల్లడించారు.1200 మంది బిడ్డలు తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్నారు. అమరులు కలలుగన్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే.తొమ్మిదేళ్లయిన కేసీఆర్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదు.భర్తీ చేస్తామన్నా లక్షా 50 వేల ఉద్యోగాలు ఏమైనాయో అంతు చిక్కడం లేదు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.ఏ త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందో ఆ తెలంగాణలో మళ్లీ నిరుద్యోగ ఆత్మహత్యలు చూస్తున్నాం.వందల కోట్ల రూపాయలకు లక్షలాది నిరుద్యోగుల జీవితాలను తాకట్టు పెట్టారని అన్నారు.30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది.. మీ పక్షాన పోరాడుతుంది.కేసీఆర్ పరీక్షలు రద్దు చేయడం కాదు.కేసీఆర్ ప్రభుత్వాన్నే నిరుద్యోగులు రద్దు చేసేందుకు సిద్ధం కండి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు తాల్లూరి చక్రవర్తి, భూర్గంపాడ్ మండల అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి, కణితి క్రిష్ణ,పినపాక మండల ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీనివాస్,ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ జాడి రాంబాబు,సీనియర్ నాయకులు కొండేరు పుల్లయ్య,పొనుగోటి చందర్రావు, మహిళా సభ్యురాలు గొంది రాధ,చందా వర ప్రసాద్,కొమరం రమేష్,యాళం బుజ్జిబాబు, జర్పుల రాము నాయక్, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఇక వెలుగులే..

## – రూ.5.75 కోట్లతో మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్

## – గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ములకలపల్లి, మార్చి 20 (మనం న్యూస్)** : అభివృద్దే మంత్రంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరిపాలన సాగుతోంది. అభివృద్ధి పథంలో అశ్వారావుపేట నియోజక వర్గం దూసుకెళ్తుంది. తనదైన మార్కుతో అనుకున్నదే తడవుగా ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమాన్ని శరవేగంగా పట్టాలెక్కించడంలో నిమగ్నమయ్యారు. ఎవరు ఊహించని రీతిలో మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ తో వెలుగులు నింపనున్నారు.మండల ప్రజలు కోరిన వెంటనే సెంట్రల్ లైటింగ్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ములకలపల్లి మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ పనుల కోసం సోమవారం రూ.5.75 కోట్లతో ప్రతిపాదనలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి అందజేశారు.ముఖ్యమంత్రి కేసీర్ ఆదేశాల మేరకు సెంట్రల్ లైటింగ్ పనులకి కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇకపై మండల కేంద్రం రాత్రి పూట వెలుగులతో నిండనుంది.మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ రావడం పట్ల స్థానికులు,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీర్ కి,ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు ఎండోమెంట్, వర్తక సంఘం సమావేశం



**పాల్వంచ టౌన్, మార్చి 20 (మనం న్యూస్)** : ఈనెల 30 న జరగబోయే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవమునకు శాస్త్రి రోడ్ లోని శ్రీ సీతారామాలయం నందు ఎండోమెంట్ మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సుమారుగా 25 వేల మంది భక్తులు వస్తారని వారికి తగిన ఏర్పాట్లు చేయాలని వారందరికీ తీర్థప్రసాదాలు మంచినీళ్లు అన్న ప్రసాదం భక్తులకు ఏ లోటు పాట్లు కలగకుండా చెయ్యాలి అని ఈ మీటింగ్ లో అన్ని విషయాలు మాట్లాడారు.ఈ సందర్భంగా ఎండోమెంట్ ఆలయ ఈవో రజనీకుమారి మరియు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరముల నుండి అత్యంత వైభవపేతంగా భద్రాచలాన్ని మరిపిస్తూ ఇక్కడ సీతారాముల స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నది అందులో సీతారాముల వారు అరణ్యవాసం చేసినప్పుడు ఈ స్థలం మీదుగా నడిచి వెళ్లారు అని పురాణాలలో ఉంది అందుకే ఈ స్థలానికి ఎంత ప్రాముఖ్యత ఏర్పడింది అని తెలియజేశారు ప్రతి ఒక్క భక్తుడు సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు తీసుకొని తదుపరి అన్న ప్రసాదం తీసుకొని వెళ్లవలసిందిగా తెలియజేశారు ఈ సమావేశంలో ఆలయ ఈవో రజిని కుమారి, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్,ఆలయ వేద పండితులు శ్రీ గోపాలకృష్ణమాచార్యులు, శ్రీ సీత రామచంద్రుల వారి సేవాదళ్ సభ్యులు, మరియు పెద్దమ్మ తల్లి గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, పెండ్యాల కృష్ణమూర్తి,దోమల కిషోర్,బచ్చు శ్రీనివాస్,దాసరి రాము,ఉప్పు శెట్టి రాకేష్,పెండ్యాల రోజాలక్ష్మి,జూలూరి మణి, అపోలో వాసవి,కోలాటం శ్రీలక్ష్మి, వారణాసి ధనలక్ష్మి,సుబ్బలక్ష్మి, శ్రీదేవి,అపోలో ప్రకాష్, రాయపూడి ప్రదీప్,బచ్చు రామ్ కుమార్,మాలే రాజేష్,బచ్చు రామ్ కుమార్,డెకరేషన్ రమేష్, హారిక,పి నిర్మల, జి దుర్గ,సిహెచ్ శ్రీదేవి,వందనపు గౌరీ,కె కవిత పాల్గొన్నారు



# పిడుగు పడి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## – ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి

**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్)** : మండల కేంద్రంలో నడింగూడెం గ్రామ పంచాయతీ సంధి బంధం గ్రామంలో శనివారం పిడుగు పడి 5 ఆవులు మృతి చెందిన విషయం తెలుసుకొని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి బాధిత కుటుంబాలను సందర్శించి వివరాలు తెలుసుకొని రెవెన్యూ అధికారి ఆర్ ఐ బుల్లి బాబు చే జరిగిన నష్టాన్ని అంచనా వేయించి బాధితులకు పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వేమూరి లాలు గ్రామస్తులు పాల్గొన్నారు

# సమ్మెకు సిద్ధమైన విఓఏలు..



**ములకలపల్లి, మార్చి 20 (మనం న్యూస్)** : క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీవోఏ ల సమస్యలను పరిస్కరించాలని ,సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్దమైన విఓఏ ల సమాఖ్య సోమవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం కి మెమోరాండం అందజేశారు . విఓఏ ల సమస్య గూర్చి ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని,రోజు రోజుకు ఆన్లైన్ పనులలో పని భారం పెంచుతున్నారు కానీ పనికి తగిన గుర్తింపు వేతనం ఇవ్వడం లేదని మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వొ్ఏ లు అందరు పారిశ్రామిక విధానాల చట్టం 1947సెక్షన్ –22సబ్ సెక్షన్ –1అనుసరించి మార్చి 20 నుండి ఏప్రిల్ 2 తారీకు వరకు 13రోజులు వరకు ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ నిలిపివేస్తున్నట్లు గౌరవ సిబ్బంది కి తెలియజేస్తున్నామని అన్నారు. టోకెన్ సమ్మెలో భాగంగా డిఆర్డిఏ పీడీ కి మెమోరాండమ్ ఇవ్వడానికి వీవోఏ లు వెళ్లగా పీడీ మీరు ఎవరు అని అడగడం విస్మయానికి గురిచేసిందని ఈ సందర్భంగా తెలిపారు. విఓఏ లు చేస్తున్న ఆఫ్ లైన్ వర్కులు పీడీ కి కూడా తెలియడం లేదని. అర్థమైంది.విఓఏ లు చేసే ప్రతి పని ఎవరు చేస్తున్నట్లు నివేదిక లు వెళ్తున్నాయని కూడా ఆన్లైన్, ఆఫ్ లైన్ పనులు నిలిపి వెయ్యాలని వీవోఏ లు నిర్ణయించుకున్నట్లు అందులో తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక మహాలక్ష్మి,ఎస్ కె షఫీయా, పెద్దుల్లమ్మ, జ్యోతి, కృష్ణకుమారి, విజయ్, సునీత, నర్సకుమారి, స్వరూప, కృష్ణకుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రేజర్లలో కంటివెలుగు ప్రారంభం

**సత్తుపల్లి టౌన్, మార్చి 20 (మనం న్యూస్)** : సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామపంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమమును పంచాయతీ కార్యదర్శి మనోహర్ సమక్షంలో గ్రామ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు ప్రారంబించారు. సోమవారం రేజర్ల పంచాయతీ కార్యాలయంలో వచ్చే నెల 11వరకు ఉండేలా ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు తెలిపారు.
ఈ కార్యక్రమం లో బీమిరెడ్డి సుబ్బారెడ్డి,. వైద్యులు, ఏ. యన్. ఎమ్.లు ఆశ వర్కర్లు, గ్రామసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఎం జనచైతన్య యాత్ర



**పాల్వంచ టౌన్, మార్చి 20 (మనం న్యూస్)** : ఈ నెల 17 న హన్మకొండ లో ప్రారంభమైన జన చైతన్య యాత్ర 21/3 న పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో సభ జయప్రదాన్ని కోరుతూ వివిధ ప్రాంతాలలో గ్రూప్ మీటింగులు నిర్వహించ మని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి దొద్దరవికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలమధ్య మత కొట్లాటలు పెట్టి ప్రభుత్వరంగం మొత్తము కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని కార్మిక చట్టాల్లో మార్పులు చేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చి యాజమాన్యాలకు ఇబ్బడి ముబ్బడి లాభాలు పోగేసి పెడుతున్నారని లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేసి ప్రజల పొదుపు సొమ్ము కార్పొరేట్ల జేబులు నింపుతున్నదని ఆయన విమర్శించారు.కోట్లాది ఉద్యోగులను ఇళ్లకు పంపిస్తున్నారని కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిరుద్యోగం తో బాధపడే ప్రజలపై గ్యాస్,పెట్రోల్ నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల వెన్ను విరుస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వీటన్నిటి కి పరిష్కారం బిజెపిని రాష్ట్రంనుండి, దేశంనుండి తరిమికొట్టడమే మార్గమని ఆయన అన్నారు కావున ఈ సభలో మేధావులు,కార్మికులు,రైతులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యురాలు కె. సత్య,ఏ రాములు నాయకులు ఈ గట్టయ్య,పి గట్టయ్య,కృష్ణ,సుజాత,సునీత పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం



**దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అన్నీ శాఖల అధికారులు హాజరై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు...ముఖ్యంగా ఐసీడీఎస్ శాఖ వారు 'పోషణా పక్షం' కార్యక్రమం ను ఈ నాటి నుండి పదిహేను రోజుల వరకు అయా అంగన్వాడీ కేంద్రాల లో (ఏప్రిల్ 3 వరకు) వుంటుంది అని ఐసీడీఎస్ పీఓ వి. జ్యోతి తెలియజేస్తూ బ్రౌచర్ ను విడుదల చేసారు.ఈ సమావేశం లో ఎంపీడీవో డి చంద్రశేఖర్ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కో ఆప్షన్ మెంబర్.... జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి వీల్ చైర్,ఆర్థిక సహాయం అందజేత



**కల్లూరు టౌన్, మార్చి 20 (మనం న్యూస్):** కల్లూరు మండల పరిధిలోని హనుమాతండ పంచాయితీ లో గనియతండా కు చెందిన బానోతు బొజ్జ కీ గత రెండు సంవత్సరాల క్రితం రోడ్ ప్రమాదం జరిగి రెండు కాళ్ళు,ఒక చెయ్యి తో పాటు మాటలు కూడా పడిపోయాయి . కుటుంబానికి అండగా ఉండాల్సిన వ్యక్తి మంచాన పడడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ కుటుంబ పోషణకు కష్టంగా మారింది .హానుమతండా సర్పంచ్ మోహన్ నాయక్ ద్వారా తెలుసుకున్న ఖమ్మం పట్టణానికి చెందిన గుగులోతు రాజారావు మనసు చలించి సోమవారం గానియతండా కు చేరుకొని తొమ్మిది వేల రూపాయలు ఖర్చు తో వీల్ చైర్ అందించారు.ఆమ్మపాలెం రాజ్య తండా కు చెందిన శ్రీ ధర్మశాస్త్ర సిద్ధుచారిటబుల్ ట్రస్ట్ వారు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతున్న సందర్భంలో సహాయం చేయుటకు సహకరించిన సర్పంచ్ దరవత్ మోహన్ నాయక్ ,దాతలకు బొజ్జ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రంజిత్ కుమార్,వంటి రామ్ నాయక్, అమర్ సింగ్, పుల్ సింగ్,హరీష్,రాజు , తిరుప, రవి,రాములు పాల్గొన్నారు

## 24న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన

**సత్తుపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** ఈకుబేరులో ఉన్న పెండింగు బిల్లులను, ప్రతీ నెల ఒకటవ తారికునే జీతాలు చెల్లించాలని తదితర ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 24న సాయంత్రం 4.00 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమంలో మండలంలోని అధిక సంఖ్యలో ఉపాధ్యాయ మిత్రులు హాజరై జయప్రదం చేయాలని సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఐ. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మధిర, మార్చి 20 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పేస్కేల్ అమలు చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ,ఉత్తర్వులులకు అనుమాతనిస్తూ జీవో జారీ చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎస్ ఈ ఆర్ పి. ఉద్యోగులు ఏపిఎం రాంబాబు, సీసీలు మురళీకృష్ణ, అద్దంకి భారతి, రమాదేవి, కోటేశ్వర్ రెడ్డి, ఎంఎస్సీ సీసీలు కే భారతి సునీత వివో ఏలు పాల్గొన్నారు.

## తల్లి,కుమారుని మృతదేహాలకు కందాళ విజయమ్మ



**కూసుమంచి, మార్చి 20 (మనం న్యూస్) :**పొన్నేకల్ సమీపంలో జరిగిన యాక్సిడెంట్ లో మృతి చెందిన, కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పల్లెబోయిన ఉప్పలరాజ్, కాంతమ్మ భౌతిక కాయానికి పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కరణల నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# వర్గీకరణ కోసం యంయస్పి పాదయాత్ర

### – సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జి కొలిగపోగు వెంకటేశ్వరరావు



**కల్లూరు, మార్చి 20 (మనం న్యూస్):** అధికారంలోకి వస్తే ఎస్సి వర్గీకరణ చేసి మాదిగలకు తల్లిని అవుతానని చెప్పిన స్వర్గీయ సుస్మా స్వరాజ్ ఇచ్చిన హామీని నేడు అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలు తుంగలో తొక్కారని, అట్టడుగునున్న నిరుపేదకు సంక్షేమ పథకాలు అందినప్పుడే సమన్యాయం.. సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పిన బీజేపీ వ్యవస్థాపకుడు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ స్ఫూర్తిగా విరుద్ధంగా దేశంలో బీజేపీ పాలన సాగుతోందని మహాజన సోషలిస్టు పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కొలికపోగు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కల్లూరు లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల సంగ్రావు మహా పాదయాత్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాల్లో కొనసాగిందని అన్నారు. వర్గీకరణ చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తన్న బిజెపి ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు.గతంలో పార్లమెంట్ సాక్షిగా బి ఆర్ యస్ పార్టీ పార్లమెంట్ సభాపక్షనేత నామ నాగేశ్వరరావు వర్గీకరణ చేపట్టాలని మాట్లాడితే బీజేపీ ప్రభుత్వం కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అంటూ ప్రగల్బాలు పలికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాదిగలతో చెలగాటం ఆడితే బీజేపీని భూస్థాపితం చేస్తామని అన్నారు. ఇక బీజేపీ తో దేశ వ్యాప్తంగా రాజకీయ యుద్ధం చేస్తామని అన్నారు.అన్ని రాజకీయ పార్టీలతో పాటు అధికార తెరాస పార్టీ కూడా తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దారెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం లో రామా నగరం నుండి పాదయాత్ర ప్రారంభిస్తామని సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల ప్రధాన రహదారులను అనుసంధానిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాల స్వామి, నల్లగట్ల కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు కోట ప్రసాద్ జొన్నలగడ్డ లక్ష్మణ్ రావూరి సీతారాములు వేల్పుల వరదయ్య కిన్నెర యాకోబు తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని ఆర్డిఓ కార్యాలయం ముట్టడి



**కల్లూరు, మార్చి 20 (మనం న్యూస్):** నంగారా భేరి– లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు దాశరద్ నాయక్ ఆధ్వర్యంలో ఏజెన్సీ చట్టాలు అమలు కోరుతూ సోమవారం కల్లూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని ముందు 500 మంది కార్యకర్తలతో నిరసన చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. పెనుబల్లి మండలం వీఎం బంజర ఏజెన్సీ ప్రాంతం అమలులో ఉన్నప్పటికీ గిరిజన నేతరుడైన దండే ఏడుకొండలు, ఏజెన్సీ మనీ యాక్ట్ వ్యతిరేకంగా ప్రామిసరీ నోట్, చెక్కులు భూమి తనకాతో అధిక వడ్డీ వసూలు చేసి, అసలు వడ్డీ చెల్లించిన కూడా అమాయక గిరిజనులు దగ్గర ప్రామిసరీ నోట్, చెక్కులను సూరిటీగా తనకా ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వకుండా బ్లాక్ మెయిల్ చేస్తున్న దండేటి ఏడుకొండల పై ఏజెన్సీ మనీ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం ఐటీడీఏ పీవో గిరిజనీతుడైన దండే ఏడుకొండల పై కల్లూరు ఆర్డిఓ కి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవాలని కారణంగా సోమవారం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన నేతరుడైన దండే ఏడుకొండలు పై చర్యలు తీసుకోవాలని ,పెనుబల్లి తాసిల్దార్ సస్పెండ్ చేయాలని గిరిజనుల పేరుతో వైన్స్ నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ,బెల్ షాపులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు గిరిజనుల పక్షాన ఉండకుండా గిరిజన నేతరుడైన ఏడుకొండలుకు సపోర్ట్ చేస్తూ అతనిపై కేసులు కాకుండా అడ్డుకుంటున్నాడని రానున్న ఎన్నికల్లో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర ఓటమికి పనిచేస్తుందని హెచ్చరించారు. అనంతరం గిరిజన నేతలైన ఏడుకొండలు, పెనుబల్లి తాసిల్దార్ , శ్రీనివాసరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకి నితపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కొమరం బుచ్చయ్య దొర, వైరా ఇంచార్జ్ లఖావత్ నాగేశ్వర్ నాయక్ ,కల్లూరు మండల అధ్యక్షులు నందా నాయక్, పెనుబల్లి మండల అధ్యక్షులు ఇస్లావత్ నాగేశ్వరరావు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు నాయక్ ,ఏనుకూరు మండల అధ్యక్షులు నాగేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ఖమ్మం రూరల్, మార్చి 20 (మనం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని కస్నాతండా,అరేంపుల,బారుగూడెం, కొండాపురం, చింతపల్లి, యం. వెనకటాయపాలెం గ్రామాల్లో వర్షానికి కల్లాల్లో తడిచిన మిర్చి పంటను సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులను ఓదార్చారు.పంట నష్టపోయిన రైతులకు మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు,మొక్కజొన్న,ఇతరత్రా పంటలకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలని కోరారు.వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు సమగ్ర నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు ఇవ్వాలని కోరారు.అనంతరం రూరల్ తశీల్దార్ తాళ్లూరి సుమకు వినతిపత్రం అందజేశారు.ఈ సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,పి.మోహన్ రావు,నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ధనియాకుల రామయ్య,దండ్యాల వెంకటేశ్వరరావు, యల్లయ్య,బొడ్డు శ్రీనివాసరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, యలమద్ది శ్రీనివాసరావు,రైతు సంఘం నాయకులు వరగాని మోహన్ రావు,దొడ్డ వెంకటప్పయ్య,తోట పెద్ద వెంకటరెడ్డి,జాలారు సంగయ్య,కోటి శ్రీనివాసరావు,కస్నా తండ ఉపసర్పంచ్ మారుతి లాలయ్య, వాంకుడోత్ శీను,భూక్య చందర్,కొప్పుల రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ బోడ మంగీ లాల్

**తిరుమలాయపాలెం, మార్చి 20 (మనం న్యూస్) :** కోక్కిరేణీ గ్రామంలో ఉన్నత పాఠశాల గోడ నిర్మాణానికి మండల పరిషత్ ప్రత్యేక నిధులతో చేపట్టనున్న పనులకు ఎంపీపీ.బోడ. మంగీ లాల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డీ, ఎంపీపీకి గ్రామ ప్రజలు, ఉపాధ్యాయల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంట.నిర్మల– క్రిష్ణ, ఉపసర్పంచ్ ఉపేందర్, ఎంపీటీసీ గుగిళ్ళ.అంబేద్కర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. సైపుధీన్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ రాజేశ్వరి, ఏపీఓ నర్సింహారావు, సెక్రటరీ రమేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయలు శివకుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలి

## – గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్

**తిరుమలాయపాలెం, మార్చి 20 (మనం న్యూస్) :** గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మేడిద పల్లి గ్రామ సర్పంచ్ బండ్ల విజయ సురేష్ పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని మేడిద పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన మిషన్ అంత్యోదయ గ్రామసభలో ఆమె



మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎర్ర పుష్పలత పాపిరెడ్డి ఉపసర్పంచ్ మోర వెంకటరెడ్డి పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు ఐకెపి గ్రామ దీపికలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈజీఎస్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ ఈజీయే సిబ్బంది పశు వైద్యాధికారి రేషన్ రేషన్ డీలర్ తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారాన్ని చెల్లించాలి...

## తహశీల్దార్ కు ఏఐకేఎంఎస్ వినతి...

**కొణిజర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని దెబ్బతిన్న మొక్కజొన్న, పెసర, మిర్చి పంటలనుయుద్ధ ప్రాతిపదికన సర్వేచేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తహశీల్దార్ దోడ్డారావు సైదులు కి ఏఐకేఎంఎస్ రాష్ట్ర



కమిటీ సభ్యులు షేక్ ఖాసీం రైతుకూలీసంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాలు పడి ఐదు రోజులు కావస్తున్న ప్రభుత్వ అధికారులు పంట సర్వే ప్రారంబం కూడా చేయలేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. కొణిజర్ల మండలంలో పల్లిపాడు, సింగరాయపాలెం, సిద్ధి నగర్, సాలె బంజర, రామ నరసయ్య నగర్,ఎన్టీఆర్ నగర్, గుబ్బగుర్తి, విక్రమ్ నగర్, చిన్నగోపతి, పెద్దగోపతి, పెద్దమునగాల, చిన్నమునగాల, మల్లుపల్లి, కొణిజర్ల, తదితర గ్రామాల్లో పలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.ఎకరానికి 50000 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి పఠాన్ ఖాసీంఖాన్, బంటు రాంలక్ష్మణులు, చల్లా ఉపేందర్, వెంకటేశ్వర్లు, కిషన్ ప్రసాద్, సంతోష్,కార్తిక్,నాగేశ్వరరావు, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతరలో అన్నదానం

**భద్రాచలం, మార్చి 20 ( మనం న్యూస్) :** ముదిరాజ్ బజార్ నందు 'శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి' జాతర సందర్భంగా ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు భద్రాచలం గౌరవ శాసనసభ్యులు పొదెం వీరయ్య శ్రీ ముత్యాలమ్మ తల్లి వారిని దర్శించుకుని అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బలుసు సతీష్,రాగం సుధాకర్,బొంత రమణ బంధం శ్రీనివాస్గౌడ్,దొడ్డిపట్ల సత్య లింగం,సరేళ్ళ వెంకటేష్,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,ఇల్లందు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి,లంకా శివ,పాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సమీక్ష సమావేశమా.. బిఆర్ఎస్ సమావేశమా..?

**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్ ) :** శ్రీరామనవమి రివ్యూ మీటింగు ప్రభుత్వ అధికారుల సమీక్ష సమావేశమా, లేక బి.ఆర్.ఎస్ లీడర్ సమావేశమా అని అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం నాడు భద్రాచలం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి సమీక్ష సమావేశంలో అధికార పార్టీ లీడర్ ఓవరాక్షన్ పట్ల అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారిక మీటింగులో పార్టీ లీడర్ హల్చల్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్న మంత్రి పోరా అజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికారులు, పత్రిక విలేకరులు విస్తు పోయారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అత్యున్నత సమావేశంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు హల్చల్ చేస్తున్న, కలెక్టర్ మౌనంగా ఉండడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీరామ నవమి అంటే ఎక్కువ బాధ్యత దేవస్థానం అధికారులపై బాధ్యత



ఉంటుంది. దేవస్థానం ఈవో ని సమావేశ వేదికపై పిలవకుండా క్రిందనే కూర్చోబెట్టడం పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఎలాంటి పదవులేని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వేదికపై కూర్చోబెట్టడం ఇది ప్రభుత్వ అధికారిక సమావేశమ లేక టిఆర్ఎస్ పార్టీ సమావేశమ అని అక్కడ ఉన్నవారు చర్చించుకోవడం కోసం మెరుపు.

# కేసీఆర్‌కు పేదోడి బాధ తెలుసు..

## – లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే ..

**వైరా, మార్చి 20 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేదోడి కష్టాలు తెలుసని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58 ,59 జీవో ప్రకారం లబ్ధిదారులకి మంజూరైన ఇండ్ల పట్టాలను వైరా మండలంలో స్టేజి పినపాక గ్రామం నందు ఎమ్మెల్యే పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేసీఆర్ అని పేదల పక్షపాతిగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రం లో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వైరా తహసీల్దార్ అరుణ స్టేజి పినపాక సర్పంచ్ పుల్లం రాజు ఎంపీపీ వేల్పుల పావని మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం వైరా మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జడ్పిటిసి నంబూరు కనకదుర్గ, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున సిరిపురం ఎంపీటీసీ మట్టూరు కృష్ణారావు జడ్పీ కో ఆప్షన్ సభ్యులు లాల్ మొహమ్మద్ రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మచ్చ నరసింహారావు ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీదేవి రైతుబంధు మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి పూసలపాడు పిఎసిఎస్ చైర్మన్ గాలి శ్రీనివాసరావు స్టేజి పినపాక ఉప సర్పంచ్ సుధాకర్ మచ్చ బుజ్జి జిల్లా బి



ఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దెల రవి వైరా బి ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాపామురళీకృష్ణ సీనియర్ నాయకులు మోరంపూడి బాబు ప్రసాద్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వైరా మండల బి ఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్ని గ్రామాల సర్పంచులు వైరా రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్ వైరా టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్ 11వ వార్డు కౌన్సిలర్ పవిత్ర కుమారి ఎంపీ ఓ జోష్నా వైరా మండల యూత్ ప్రెసిడెంట్ జవాజి నాగరాజు వైరా స్టేజి పినపాక బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ (ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**మధిర, మార్చి 20 (మనం న్యూస్):** సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బృందం ఈనెల 22వ తేదీన మధిర పట్టణా చేరుకుంటుందని ఈ సందర్భంగా మధిర పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం కృష్ణాపురం, మాటూరు గ్రామలలో విస్తృతంగా గ్రూప్ మీటింగులు పెడుతూకరపతాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పిలుపుచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసిరిపురం వద్ద ప్రవేశిస్తున్న జన చైతన్య యాత్ర బృందాకు భారీగా స్వాగతం పలుకుతుఅక్కడి నుండి మధిర పట్టణంకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మధిర పట్టణం తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తాలో 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి సీపీఎం పార్టీ, వివిధ ప్రజాసంఘాల నాయకులకు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని



జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేదుకే ఈ జన సైతన్య యాత్రను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సంఘం జిల్లా నాయకులు పడకంటి మురళి ,సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శులు తేజవత్ నాగేశ్వరరావు, బుర్ర ఏసు, డి వై ఎఫ్ ఐ నాయకులు రత్నగిరి, గోపీ, వంశీ, రవి, కిరణ్, ఆనంద్, సాయి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్ర

**మధిర, మార్చి 20 (మనం న్యూస్):** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగాఎర్రుపాలెం హరిజనవాడలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీతో కలిపి ఇంటింటికి ప్రచారం చేసినారు.ప్రతి ఇంటికి తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడోయాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తాము అని వివరిస్తూ ఇప్పటివరకు అధికారంలో ఉన్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చేసిన మోసం గురించి వివరిస్తూ కాంగ్రెస్ కరపత్రం మరియు డోర్ పోస్టర్లు అందిస్తూ గడపగడపకి ప్రచారం పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి చేసినారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, టౌన్ కాంగ్రెస్



అధ్యక్షులు నాయకులు కడియం శ్రీనివాసరావు,అనుమోలు వెంకటకృష్ణారావు,యన్నం పిచ్చిరెడ్డి, ఎస్ కే జానీ బాషా,దేవరకొండ శీను,మల్లెల లక్ష్మణరావు, గుడ్డేటి బాబురావు, దేవరకొండ వెంకటరత్నం,సగ్గుర్తి వెంకటనారాయణ,నంద్రు జనార్ధన్,భానావత్ శ్రీను,నంద్రు జమలయ్య,దేవరకొండ ఏడుకొండలు,పార్శపు ప్రసాద్ పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీలో ప్రభుత్వానిదే నైతిక బాధ్యత

### బిజెపి వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు – బిజెపి ఆధ్వర్యంలో వైరాలో నిరసన దీక్ష ..



**వైరా, మార్చి 20 (మనం న్యూస్) :** టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీలో ఘటన లో రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని బిజెపి జిల్లా నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి ఎస్ పి ఎస్ సి గ్రూప్ వన్ పరీక్ష పత్రాల లీకేజీ వల్ల నిరుద్యోగ యువత కు తీవ్ర నష్టం వాటిలిందని ఆరోపించారు. నీళ్లు, నిధులు , నియామకాల పేరు తో అధికారంలోకి వచ్చి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో తీవ్ర అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. తక్షణమే సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపి నష్టపోయిన నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి జరిగే పరీక్షల్లో యువతకు అన్యాయం చేసే విధంగా లీకేజీ ఘటన జరిగితే పోరాటాలు ఉదృతం చేస్తామని తెలియజేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిపి నాయక్ జిల్లా నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు. నరుకుల వెంకటేశ్వరరావు. దిద్దుకూరి కార్తీక్. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ. వైరా రూరల్ అధ్యక్షులు కోసూరు గోపాలకృష్ణ. కొనిజర్ల మండల అధ్యక్షులు తుప్పటి మల్లికార్జున్. ఏన్కూర్ మండల అధ్యక్షులు నల్లమోతు రమేష్. కారేపల్లి మండల అధ్యక్షులు దాసరి శ్రీను. వైరా టౌన్ ప్రధాన కార్యదర్స్ లు మనుబోలువెంకటకృష్ణ. పాప కంటి నరేష్. పిల్లి వెంకట సతీష్. కూచిపూడి వెంకటేశ్వర్లు.సీలం రమేష్. కొమ్ము విజయ్ . నాగేంద్రబాబు.చింతనిప్పు రామారావు. కూరగాయల దిలీప్. మల్లేష్ .జనార్ధన్. రాము .రాజేష్ .సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శోభ కృత్ పంచాంగ ఆవిష్కరణ



**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్ ) :** గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో మార్చి 20వ తేదీ మాస శివరాత్రి పండుగ భద్రాచలం శృంగేరి మహాసంస్థానం శ్రీ అంబా సత్రంలో శ్రీ శోభ కృత్ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన బ్రాహ్మణ సంఘ సమావేశంలో గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ ఈ శ్రీ శోభ కృత్ నామ సంవత్సరం ప్రజలందరు శోభాయ మానంగా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారని అన్ని అన్నారు. వర్గాల ప్రజలు తాము చేసుకునే పని పాటల్లో వారి వారి వృత్తి వ్యవహారాలలో అభివృద్ధి చెందుతూ భగవదా అనుగ్రహంతో అభివృద్ధి పదం వైపు పయనిస్తారని తెలిపారు. ముందుగా వేద పటణంతో ప్రారంభించి అనంతరం పంచాంగ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు గర్నెపూడి శ్రీరామ్ శర్మ చకిలం కవిత డి రాజు శర్మ కె వి ఎస్ శర్మ రామప్ప శాస్త్రి బుక్కపట్నం రామాచార్యులు కే విజయకుమార్ ఇంగువ రామకృష్ణ శాస్త్రి కాక రాలశర్మ దత్తాత్రేయ శర్మ కే విజయ్ కుమార్ పి దివాకర్ శర్మ బి పవన్ కుమార్ శర్మ ఎస్ అశోక్ కుమార్ శర్మ కే కృష్ణశర్మ వై శశికాంత్ శర్మ ఆర్వి శ్రీనివాస్ శర్మ డి భాస్కర శర్మ బి సత్యప్రసాద్ శర్మ కేదార్నాథ్ శశికాంత్ శర్మ సుమంత్ శర్మ మోహన్ రావు ఎం సత్యానారాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## జెఏఓ సత్యనారాయణ మృతికి వనమా సంతాపం



**పాల్వంచ టౌన్ మార్చి 20(మనం న్యూస్) :** మున్నూరు కాపు సంఘం నాయకులు కేటీపీఎస్ రిటైర్డ్ జె ఏ ఓ సత్యానారాయణ ఆకస్మిక మృతి పట్ల కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రఘాడ సానుభూతి, సంతాపం తెలిపారు.ఆయన భౌతికఖాయానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,కొత్వాల సత్యనారాయణ,దోర్నాల పాపారావు, సాధం రామకృష్ణ,వై.వి విజయ భాస్కర్, రావమారావు,కొత్వాల ఉమామహేశ్వరరావు, వనమా చినబాబు,కొత్వాల ఆనంద్,చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కదం తొక్కిన ఎర్రదండు

### సిపిఎం జనచైతన్య యాత్రకు అపూర్వ స్పందన

### భారీ మోటర్ ర్యాలీతో అలరించిన సిపిఎం శ్రేణులు




**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్):** బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజలను జాగృతం చేసే ఉద్దేశంతో సిపి(ఐ)ఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర సోమవారం సాయంత్రం భద్రాచలం పట్టణంలోకి చేరుకుంది. భద్రాచలం పట్టణ శివారు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాత్ర బృందానికి భారీ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఎర్రజెండాలు చేత బూని, ఎర్ర నీ చొక్కాలను ధరించిన సిపిఎం శ్రేణులు ఈ సందర్భంగా భారీ మోటర్ ర్యాలీ నిర్వహించారు.



భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, యుబీ సెంటర్, పాత మార్కెట్ రోడ్, మసీదు రోడ్, సినిమా హాల్ రోడ్డు మీదుగా ఈ ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో భద్రాచలం మాజీ ఎమ్మెల్యేలు దివంగత కుంజా బుజ్జి,సున్నం రాజయ్య విగ్రహాలకు,అల్లూరి సీతారామరాజు, మల్లు దొర గంటం దొర విగ్రహాలకు సిపిఎం నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. సిపిఎం భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టారు. ప్రతిపక్ష నేతలను అరెస్టు చేసి లొంగదీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వం అదాని పట్ల చూపిస్తున్న ప్రేమ ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. అదానికి లక్షల రూపాయలు కట్టబెట్టిన మోడీ ప్రభుత్వం మరి అతడిని అరెస్టు చేయకపోవడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో వెల్లడించాలని కోరారు. భారతదేశంలో తరతరాలుగా వస్తున్న లౌకిక, ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేస్తోందని విమర్శించారు. బిజెపి అధికారం చేపట్టాక ముస్లింలు, క్రైస్తవులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇది రాజరిక ప్రభుత్వమా..? ప్రజాస్వామ్యం ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఫాసిస్టు విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి దేశభక్తి అసలే లేదని, గాంధీ మహాత్ముని చంపిన గాడ్సే విగ్రహం పార్లమెంట్లో పెడతానంటూ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలో అమలు పరచాలని చూస్తోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని తుదముట్టించే కుట్రలకు బిజెపి పాల్పడుతోందని ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని పేర్కొన్నారు. బిజెపి తెలంగాణలోకి ప్రవేశిస్తే అతిపెద్ద ప్రమాదం అని, ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని సూచించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతగా ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9వ తేదీన ఉభయ కమ్యూనిస్టుల పార్టీ సమావేశాలు జరుగుతాయని.. వచ్చే ఎన్నికలకు సంబంధించినటువంటి సీట్లు సర్దుబాటు ఈ సమావేశంలో తుది నిర్ణయం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిస్టుల శక్తి ఏమిటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని వెల్లడించారు. ఈ బహిరంగ సభలో సిపిఎం మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఐఎం డివిజన్ కో కన్వీనర్ కారం పుల్లయ్య, సిపిఐ భద్రాచలం మండల కార్యదర్శి అకోజు సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు. కాగా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్,పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,డివిజన్ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కిరిపాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, ఎటపాక మండల కార్యదర్శి ఐ వెంకటేశ్వరరావు, భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, యర్రంశెట్టి వెంకట రామారావు, ఎన్ లీలావతి, సంతోష్ కుమార్, కుసుమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**తిరుమలాయపాలెం మార్చి 20(మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం తమ గోడు వినడం లేదని, హామీలను అమలు చేయడం లేదని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జె ట్లో నిధులు కేటాయించాలని వీఆర్ఏ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అజిత్ ఫిబ్రవరి 5న ఆర్థిక మంత్రి హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. 2017 ఫిబ్రవరి 24న కేసీఆర్ వారసతపు వీఆర్ఏలను ప్రగతి భవన్ కు పిలిచి మాట్లాడారు. వీఆర్ఏలను ఇతర శాఖల్లోకి పంపి రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 2020 సెప్టెంబరు 9న అసెంబ్లీ సమావేశాల్లో కేసీ ఆర్ కొత్త రెవెన్యూ చట్టం తీసుకొస్తూ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సమయంలో కూడా వీఆర్ఏల ఉద్యోగాలకు భరోసా ఇచ్చారు. విద్యార్హత కలిగిన వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేస్తామని, పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరాలు నిండిన వారసత్వ వీఆర్ఏల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లు గడిచినా కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదు. హామీలు అమలు చేయాలంటూ గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేసిన సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీని ఏమాత్రం నిలబెట్టుకోలేదని వీఆర్ఏల జిల్లా అధ్యక్షులు ఎస్ కే అజీజ్ పేర్కొన్నారు



## గోవిందపురం (ఎల్ )లో ఇంటింటికి తెలుగుదేశం

**బోనకల్ మార్చి 20 (మనం న్యూస్) :** బోనకల్ మార్చి : మండల పరిధిలోని గోవిందపురం (ఎల్ ) గ్రామం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్నిరాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ డా,వాసిరెడ్డి రామనాథం సోమవారం ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్ష,కార్యదర్శులతో కలిసి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలు పంచుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగినదని, ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రాలు పంచుతూ సభ్యత్వాలను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో దిగ్విజయంగా పూర్తి చేయాలని, రెండు ద శాబ్దాల పాటు తెలుగుదేశం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ,కల్యాణపు. వెంకటేశ్వరరావు, మామిళ్ళ. కోటేశ్వరరావు, మామిళ్ళ. నరసింహారావు, బండి. శ్రీనివాసరావు, షేక్త.బాజీ కనగాల. వీరబాబు, షేక్ చక్రీ, కంకణబోయిన. సుబ్బారావు, ఇస్సామ్. వెంకన్న మరియు, కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకున్న పోలీస్ సిబ్బంది

## – అభినందించిన ఎస్పి శరత్ చంద్ర పవార్



**మహబూబాబాద్, మార్చి 20(మనం ప్రతినిధి):** వర్టికల్ పనితీరులో రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందుకున్న జిల్లా పోలీసులను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అభినందించారు. హెచ్.డి.ఎఫ్ .సి బ్యాంక్ వారు 2022 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది మెరిటోరియస్ మరియు ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్లను సత్కరించడానికి ముందుకు రాగా రిసిప్షన్ వర్టికల్ పనితీరు 2022 సంవత్సరంలో వారి క్రియాత్మక సామర్థ్యాలు, ప్రవర్తన అంశాలు, కీర్తి , సమగ్రత ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది మెరిటోరియస్ ఫంక్షనల్ వర్టికల్ ఆఫీసర్లను ఎంపిక చేశారని తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు రిసిప్షన్ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ చేతుల మీదుగా రివార్డ్ పురస్కారం అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 75 మంది మెరిటోరియస్ మరియు ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్లలో మహబూబాబాద్ జిల్లా నుండి ముగ్గురు రిసిప్షన్ మహిళా కానిస్టేబుల్ ఆఫీసర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ మహిళా ఏఎస్ఐ ఆ. శోభారాణి, కురవి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ గాడిపెల్లి అనితా రాణి ,మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ ఎ.నాగమణిలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైనదని, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం కల్పించడంలో రిసెప్షన్ అధికారి ముఖ్య పాత్ర వహిస్తారని తెలిపారు. రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు.

# మనం మహబూబాబాద్

## వివి ప్యాడ్ లను పకడ్బందీగా తరలించాలి : కలెక్టర్ కె శశాంక



**మహబూబాబాద్, మార్చి 20 (మనం ప్రతినిధి):** వివి ప్యాడ్ లను పకడ్బందీగా తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 578 ఎం–2 టైప్ వి.వి.ప్యాడ్ లను జిల్లా నుండి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి పకడ్బందీగా తిరుపతి ఇసిఐఎల్ ఫ్యాక్టరీకి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ విభాగం తహశీల్దార్ అనురాధ బాయి, మహబూబాబాద్ తహశీల్దార్ నాగ భవాని, డిప్యూటీ తహసీల్దార్ గణేష్, సిబ్బంది బషీర్, రంజిత్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా పేపర్ లీకేజీ బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ఆందోళన



**మహబూబాబాద్ టౌన్, మార్చి 20(మనం న్యూస్) :** టీ ఎస్ పీ ఎస్ సి పరీక్షల నిర్వహణ లో వైఫల్యాలను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట .బీజేపీ జిల్లా నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. పేపర్ లీకేజీ బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్ రావు మాట్లాడుతూ... పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యుల పై సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ తో లక్షల మంది నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంపై మంత్రి కేటీఆర్ సాధారణ విషయంగా చూడడం శోచనీయం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనె స్పందించి ఈ వ్యవహారం పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ,ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని చైర్మన్ జనార్దన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని లీకేజీల కు కారణమైన ప్రవీణ్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజ్ కేసును సిబిఐ కి అప్పచెప్పాలి



**మహబూబాబాద్ టౌన్, మార్చి 20(మనం న్యూస్) :** టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజ్ కేసును సిబిఐ కి అప్పచెప్పాలని బిఎస్‌పి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి దార్ల శివరాజ్ అన్నారు. సోమవారం బిఎస్‌పి మహబూబాబాద్ అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేతకాని తనం వల్లే పేపర్ లీకేజ్ జరిగింది అని ఆయన ఆరోపించారు. జరిగిన తప్పుల కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పని చేసే సిట్ కు కేసు ను అప్పచెప్పి లీకులు చేసినవారిని కాపాడే ప్రయత్నం చేస్తుంది అని ఆయన ఆరోపించారు. తక్షణమే కేసు ను సిబిఐ కి అప్పచెప్పి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్త శుద్ధి నిరూపించుకోవాలి అని ఆయన డిమాండ్ చేసారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగ శిక్షించాలి అని ఆయన కోరారు.పేపర్ లీక్ సమస్య ను మొదటగ ఆఖ్కి వెలుగులోకి తెచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు ఆ. వీరాస్వామి, డోర్నకల్ మండలం అధ్యక్షులు కోండ్ర అరుణ్, బి.అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం అప్రజాస్వామ్యం

**తొర్రూరు మార్చి 20 (మనం న్యూస్) :** తొర్రూరు డివిజన్‌లో మున్సిపల్ కేంద్రంలో విశ్రాంతిభవనంలో ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విరుద్ధమని హెచ్చరించారు, గత కొద్ది సంవత్సరాల ప్రజల పక్షాన విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఉంటున్న తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు, అధికార పార్టీకి చెందిన వాళ్లు అనుచరులు పట్టపగలే భౌతిక దాడులు చేయడము ఎంతవరకు సమంజసం అని అన్నారు, ఈ విషయాన్ని ప్రజలు విద్యార్థులు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం లాలయ్య డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్ మండల ప్రెసిడెంట్ డివిజన్ కమిటీ మెంబర్ శ్రీకాంత్, నరసింహుల పేట మండల జాయింట్ సెక్రెటరీ నగేష్, తదితరులు పాల్గొన్నారు,



## అంగన్వాడి సెంటర్ లో అవగాహన సదస్సు

**పెద్దవంగర, మార్చి 20, (మనం న్యూస్) :** అంగన్వాడి సెంటర్ల ద్వారా పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి సూచించారు. సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ ప్రాజెక్టు తొరూరు వారి ఆధ్వర్యంలో పోషణ అభియాన్, చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఈదురు రాజేశ్వరి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు తల్లులు అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా విధులు నిర్వహణ : ఎస్పి



**మహబూబాబాద్, మార్చి 20(మనం ప్రతినిధి):** పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా విధుల నిర్వహణ ఉండాలని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం నాడు ప్రజావాణిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాధుదరుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సిఫారసు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థ పై బాధిత ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి అని ఎస్పీ అన్నారు. ఫిర్యాధుదారుల నుండి ఫిర్యాధు స్వీకరించి వెంటనే సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజూ పని దినాలలో ఉదయం 11:00 నుండి 2:00 ల వరకు ఫిర్యాధుదారులు వారి సమస్యల పరిష్కారం కోసం కలవచ్చు అని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రతి ఇంటి వెలుగు కంటి వెలుగు
## యంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్ .

**కురవి మార్చి 20 (మనం న్యూస్) :** మండలంలోని నేరడ, మోదుగుల గూడెం, కాంపల్లి గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారంప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టినందున ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో తమ కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్,యంపిడిఓ సరస్వతి , స్థానిక సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, ఉపసర్పంచ్ హేమంత్,వార్డు సభ్యులు కాంతయ్య, ఉపేందర్ ,మాజీ వైస్ ఎంపిపి కొండబత్తుల రవీందర్, మోదుగుల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గాడిపల్లి రాములు, రైతు కోఆర్డినేటర్ దేవెందర్ రెడ్డి,అయిలి నరహరి బి ఆర్ ఎస్ నాయకులు శ్యామల అశోక్,గండివెంకటమల్లు, కందిపాటి వెంకన్న,కొత్త వీరన్న,యూత్ అధ్యక్షుడు అయిలి వీరేందర్, కాంపల్లి సర్పంచ్ తోట శోభారాణి రమేష్,ఉప సర్పంచ్ చంద్రయ్య, మాజీ వైస్ ఎంపిపి పెద్దివెంకన్న, వార్డు సభ్యురాలు పులసాని శశిరేఖ,మాజీ యంపిటిసి పెద్ద మల్లయ్య, గంద్రాతి మల్లయ్య ఆశా వర్కర్లు,ఏఎన్ ఎం లు , ,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకునికి మాతృవియోగం

**కురవి మార్చి 20 (మనం న్యూస్) :** మండలంలోని కందికొండ గ్రామ వాసి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండి మాదవ్ మాతృమూర్తి కాంతమ్మ సోమవారం మృతిచెందారు. ఆమె చిత్రపటానికి పలువురు బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజు నాయక్, మాజీ యం పి పి గుడిబోయిన రాంచంద్రయ్య, యంపిటిసి చల్లగుండ్ల గణేష్,బి ఆర్ ఎస్ నాయకులు బండి యతిరాజ్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్,బి ఆర్ ఎస్ వి డోర్నకల్ నియోజకవర్గ నాయకులు బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీటీసీ విజయ

**పెద్దవంగర, మార్చి 20, (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో దేశం గర్వించే విధంగా రాష్ట్ర ప్రజలందరి అంధత్వాన్ని రూపుమాపడం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింద ఎంపీటీసీ భానోత్ విజయ అన్నారు. సోమవారం రోజున దీనిలో భాగంగా మండలంలోని యాజమాన్సింగ్ తండాలో ఎంపీటీసీ భానోత్ విజయ సోమన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపిటిసి విజయ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాటోత్ హరిసింగ్ నాయక్, డాక్టర్ ఎం హరికృష్ణ, డాక్టర్ నరేష్, డిఈఓ ఆనంద్, సూపర్వైజర్ అనంతలక్ష్మి, ఏఎన్ఎం నాగజ్యోతి, ఈశ్వరి, ఆశా వర్కర్ రాణి, పంచాయతీ కార్యదర్శులు మహేష్, పావని, జాటోత్ రామచంద్రనాయక్, దేవేందర్ పాల్గొన్నారు.



## ఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత : ఎంపిపి

**పెద్దవంగర, మార్చి 20, (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంగా మారిందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామపంచాయతీలో ఆవుల కవితకు 60 వేల రూపాయల చెక్కును స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాసరెడ్డి తో కలిసి అందించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల వైద్య ఖర్చులకు కోసం ఎంతగానో దోహదం చేస్తుందని, ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా సీఎం కేసీఆర్ నిలిచిపోతారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆవుల సోమన్న, గ్రామ రైతు సెల్ అధ్యక్షులు గజ్జి శివయ్య, నాయకులు ఆవుల సత్యనారాయణ, కోతి రాజు, గజ్జి వెంకన్న, ఆవుల ఎంకన్న, సోమేశ్వర్, ఐలయ్య, ఏల్తూరి మహేష్, కేతమ్మ, భారతమ్మ శోభ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మార్చి 20(మనం ప్రతినిధి):** ప్రజల నుండి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కారించాలని అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు గ్రీవిన్స్ లో వచ్చిన 70 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారంనాడు నిర్వహించిన ప్రజావాణి లో 70 దరఖాస్తులను కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలకై పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ సందర్భంగా బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామంలోని ప్రకాష్ నగర్ తండా వాసులు తమ తాండాలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లేక గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్న పిల్లలకు చదువు చెప్పేవారు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీకి టీచర్ ను కేటాయించి గర్భిణీ స్త్రీల సమస్యలు, చిన్న పిల్లల చదువులకు సహకారాన్ని అందించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలో 25వ వార్డు నందమూరి నగర్ కాలనీ కి చెందిన మచ్చ సునిత తను పది సంవత్సరాలుగా అద్దె ఇంటిలో నివసిస్తు కుట్టు మిషన్ తో బట్టలు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నానని తన భర్త దినసరి కూలీ అని గతంలో డబుల్ బెడ్రూం ఇళ్లకోసం దరఖాస్తు చేసుకొనగా స్థానిక తహసీల్దార్ విచారణకు వచ్చి మా యొక్క స్థితిని పరిశీలించారని, దయతో తమకు డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చేలా తగు న్యాయం చేయాలని కోరారు.పట్టణంలో 200 మంది దళిత కుటుంబాలకు చెందిన ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచామని,పేద పారిశుద్ధ్య కార్మికులమైన తమకు ఇంటి స్థలాలను కేటాయించి న్యాయం చేయాలని కోరారు.పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన కాలేరు మల్లయ్య ఫిబ్రవరి లో తన కూతురి వివాహం చేశానని మీ సేవాలో కళ్యాణ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోగా కొన్ని కారణాల వలన దరఖాస్తు ను అంగీకరించుట లేదని కళ్యాణ లక్ష్మీ పథకానికి నా యొక్క దరఖాస్తును అంగీకరించే విధంగా తనకు న్యాయం చేయాలని కోరారు.నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రూపిరెడ్డి దిలీప్ రెడ్డి గ్రీన్ ఫీల్ హై వే రోడ్డులో తన వ్యవసాయ భూమిలో ఉన్న పివిసి వైపు లైను నష్టం జరుగుతుందని తన పైపు లైనును సర్వే చేసి నష్టానికి పరిహారం ఇప్పించేందుకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ప్రజావాణికి విచ్చేసి జిల్లా కలెక్టర్ తో తన దృష్టికి వచ్చిన జిల్లాలోని కొంతమంది రైతుల భూ సమస్యలను అ దేవిధంగా కురవి దేవాలయ భూములు ఆక్రమణకు గురి కాకుండా సర్వే చేసి చర్యలు చేపట్టాలన్నారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం.పి వెంట ప్రజాప్రతినిధులు,ప్రజలు ఉన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# చైల్డ్ లైన్ వారిచే అవగాహన సదస్సు

**మరిపెడ మార్చి 20(మనం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో మహబూబాబాద్ చైల్ లైన్ 1098 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి ఎస్ వి ఎన్ మాధురి అధ్యక్షత వహించారు. ముందుగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చైల్ లైన్ పై అవగాహన కలిగి ఉండాలని, బడి ఈడు పిల్లలపై ఎలాంటి వేధింపులున్న 1098 కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని చెప్పారు. తదుపరి ముఖ్య అతిథులు చైల్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న వారిని పిల్లలకు నాలుగు రకాల హక్కులుంటాయన్నారు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కు ఉంటాయని చెప్పారు. ఆర్టిఇ 2009 ప్రకారం 14 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు బడిలోనే ఉండాలని అన్నారు. చైల్డ్ ట్రాఫికింగ్, పిల్లల అక్రమ రవాణా అడ్డుకోవడం కోసం 1956 లో పి ఐ టి ఏ ఏర్పడిందని చెప్పారు.




మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ పలు ఉదాహరణలతో పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి సమన్వయ కర్తగా రామ్మోహన్ బయగాని వ్యవహరించారు. కార్యక్రమంలో చైల్ లైన్ స్టాఫ్ అరుణ, కళ్యాణి,సాయి, పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీశైలం, శౌరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రోటీన్లతో కూడిన పోషకాహారంతో టిబీ వ్యాధి మటుమాయం

**మహబూబాబాద్, మార్చి.20(మనం ప్రతినిధి):** ప్రోటీన్లతో కూడిన పోషక ఆహారంతో టీబీ వ్యాధిని అరికట్ట వచ్చునని టీబీ అలర్ట్ ఇండియా డాక్టర్ విశాల్ అన్నారు. సోమవారం లైన్స్ క్లబ్ మహబూబాబాద్ లో, డాక్టర్ మురళీధర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రాం ఆఫీసర్ టీబి ఆద్వర్యంలో క్షయ వ్యాధిపై వైద్యాధికారులకు, టీబి నోడల్ సూపర్వైజర్స్ కి క్షయ వ్యాధిపై వర్క్ షాప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ టీబీ అన్నది ఒక అంటు వ్యాధని ఇది ఒక బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందని, ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని ముఖ్యంగా దగ్గినప్పుడు గాలి ద్వారా సంక్రమిస్తుందని, సరియైన మందులను సరియైన సమయంలో వాడడం వల్ల టీబి ని నయం చేయవచ్చునని పేర్కొన్నారు. టీబి లక్షణాలు ముఖ్యంగా, బరువు తగ్గిపోవడం చాతిలో నొప్పి, బలహీనంగా లేదా అలసటగా అనిపించడం రాత్రిపూట చెమట పట్టడం ఉమ్మిలో రక్తం పడడం,జ్వరం రావడం కళ్ళే తెమడతో ఎడతెరిపిలేని దగ్గు, ఆకలి మందగించడం జరుగుతుందని అన్నారు. టీబీ రోగులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం మరియు ప్రోటీన్లతో కూడిన పోషకాహారం తీసుకుంటూ ఉండాలని



బలవర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరుగుతుందని మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాలు కూడా ఉండవని ఆరోగ్యంగా జీవించగలుగుతారని టీబీ పేషెంట్లకు పత్యం లాంటిది ఏమీ లేదని బాగా తినాలని తెలంగాణ ప్రభుత్వం టీబీ చికిత్స తీసుకునే వారికి పోషకాహార నిమిత్తం ప్రతినెల 500 రూపాయలు ఆరు నెలల కాలం ఇవ్వడానికి డిబిటి అనే పథకం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది పేర్కొన్నారు.ఈ అవగాహన సదస్సులో, డిప్యూటీ మాస్ మీడియా ఇన్చార్జి కెవి రాజు, టీబి కోఆర్డినేటర్ వెంకట్, ట్రీట్మెంట్ ఆర్గనైజర్స్ భాస్కర్, అశోక్, శ్రీధర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణ అర్జున్ రావు, వైద్యాధికారులు, టీబి నోడల్ సూపర్వైజర్స్,రామకృష్ణ హెచ్. ఇ.ఒ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై నివేదికలు అందించాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి20(మనం ప్రతినిధి):** అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేదికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం పై సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలకు పంటలు, ఆస్తి ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలి పోవడం, ట్రాన్సుఫార్మర్స్ మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్ధరించాలన్నారు.జిల్లాలో తొర్రురు్, దంతాలపల్లి, పెద్ద వంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు తదితర మండలాలలో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణ నష్టం జరిగినట్లు, పెద్ద వంగర మండలంలో చనిపోయిన పాడి పశువు వివరాలు అందించాలన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సమాచారం తో నివేదికలు అందించాలన్నారు.అలాగే ఉద్యాన శాఖ పంట నష్టంపై నివేదిక అందజేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీఓ లు కొమరయ్య, రమేష్, వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్..



**కొత్తగూడ మార్చి 20 (మనం న్యూస్ ):** గత మూడు రోజుల నుండి మండలంలో ఈదురుగాలలు వడగండ్ల వర్షాలు కురుస్తూన్నాయని, దీని వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో జరిగిన సమావేశంలో అఖిల భారత రైతుకుల సంఘం మండలఅధ్యక్షకార్యదర్శులు బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగేందర్ లు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి మండలంలో ఈదురుగాలులు వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతందానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని మొక్కజొన్న పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున వరికి 40 వేల రూపాయలు చొప్పున మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఇతర చిరుధాన్యాల పంటలకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా వడగండ్ల వర్షాలకు ఈదురుగాలతో ఇల్లు కూలిపోయిన ఇండ్లకు నష్ట పరిహారం ఇచ్చి ఉరుములతో చని పోయిన కుటుంబాలకు పశువులకి నష్టపరిహారం ఇచ్చి పేద మధ్య తరగతి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు అన్నారు. వ్యవసాయ ప్రభుత్వ అధికారులచే వెంటనే సర్వేలు నిర్వహించి నష్ట పరిహార సహాయక చర్యలను వేగవంతం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులుచేరాలుపసునూరి రాజమల్లు సువర్ణపాక నర్సయ్య కూసా సూరయ్య రాయపూరి కొమురయ్య భూక్య పూర్ణ గొగ్గేలా రాంబాబు సదానందం ఎత్తటి రాంరెడ్డి హచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి : మున్సిపల్ కమిషనర్

**తొర్రూర్ మార్చి20 (మనంన్యూస్) :** తొర్రూరు పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ద డమే లక్ష్యమని కమిషనర్ సింగారపు కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని 12 వార్డ్.15 వార్డ్ ,3 వ వార్డ్ ల లో కలియ తిరుగుతూ శానిటేషన్, వాటర్ సమస్య పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ ప్లాట్లలో ప్లాస్టిక్ కవర్లు ఉండడం వలన ఖాళీ ప్లాట్ ల యజమానులు ఎవరి ప్లాట్లలో వారు చెత్త లేకుండా చేసుకోవాలని వారం రోజుల లోపల తమ ఫ్లాట్లను క్లీన్ చేసుకోవాలన్నారు లేకుంటే మున్సిపల్ సిబ్బందిచే తొలగించి మీ నుండి 500 రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. ఏమైనా వాటర్ సమస్యలు ఉన్నట్టయితే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. ఇంటి పన్నులు దుకాణా లైసెన్స్ ఫీజులు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. మహేందర్ వాటర్ మెన్స్ పాల్గొన్నారు

# బీఆర్ఎస్ శ్రేణులంత కలసికట్టుగా పనిచేయాలి

## మహబూబాబాద్ జెడ్పీ ఛైర్‌పర్సన్ బిందు



**గార్ల మార్చి 20(మనం ప్రతినిధి):** వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరు కలసి కట్టుగా పని చేసి ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా జడ్పిచైర్పసన్ ఆంగోత్ బిందు పేర్కొన్నారు.సోమవారంనాడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి శాఖ మంత్రి కేటీఆర్, ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ల సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన స్థానిక వర్తక సంఘం భవనంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాని బిందు ముఖ్య అతిథగా పాల్గొని మాట్లాడుతూ త్వరలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనలకు పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేసి ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపిపి మూడు శివాజీ చౌహన్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, వేట వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, ఆత్మ కమిటీ సభ్యులు మందనపు భాస్కర్ రావు,ఎంపిటీసిల ఇన్చార్జిలు పల్లెబోయిన లింగయ్య, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు,బుడిగ మురళి, మాలోత్ సురేష్, మీగడ శ్రీను, పులిచింతల వీరారెడ్డి, గోదాల వెంకట్ రెడ్డి,లచ్చు నాయక్, మాలోత్ బన్సిలాల్,అన్ని గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు సొసైటీ డైరెక్టర్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మాలోత్ రమేష్ (ఎస్టీ. సెల్), మరికంటి సర్వయ్య(ఎస్సీ. సెల్),గార్ల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గాజుల గణేష్ ఇస్లావత్ రావుజి కార్యదర్శులు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం...



**మహబూబాబాద్ మార్చి 20(మనం ప్రతినిధి):** ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ తహశీల్దారు నాగ భవాని అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఐ డి ఓ సి కవిత కాలనీలోని 255 సర్వే నెంబర్ లో పలువురు గుడిసెలు వేసుకునేందుకు రాగా ఆక్రమణలను తొలగించడం జరిగిందని తహశీల్దారు తెలిపారు.ఇకముందు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇండ్లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలి



**కురవి మార్చి 20 (మనం న్యూస్) :** కురవి మండలంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి మండలంలో ని వందలాది ఎకరాల మొక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. అందులో భాగంగా బలపాల గ్రామంలో మల్లెడి కోటయ్య, ఎలగం సత్యనారాయణ, నెల్లూరు రామకోటయ్య లకు చెందిన మొక్కజొన్న పంట దెబ్బతినడంతో బలపాల క్లస్టర్ వ్యవసాయ అధికారి లయ సందర్శించి గ్రామంలోని పంట నష్ట వివరాలను సేకరించారు. వారితోపాటు పాల్గొన్న ఏఐకేఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గునగంటి రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ లు మాట్లాడుతూ ఆరుగాలంకరించిన రైతన్న పంట చేతికొస్తుందనే సమయానికి అకాల వర్షం రైతులను దెబ్బతీసి వారిని కోలుకోకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల మోహన్రావు, పిట్టల దర్గయ్య, భూక్య రాము, భూక్య గణేష్, బాధావ శ్రీను, వేముల రంగయ్య, ఎస్కే లాల్ బి, ఎలగందశరథం తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు బిఆర్ఎస్ సీనియర్ నాయకుని ఆశీస్సులు



**కురవి, మార్చి 20(మనం న్యూస్) :** అయ్యగారి పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ని మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, డోర్నకల్ మండల పార్టీ అధ్యక్షులు నున్నరమణ, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, సీనియర్ నాయకులు గొర్ల సత్తిరెడ్డి, డోర్నకల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం, మాజీ యంపిపి గుడిబోయిన రాంచంద్రయ్య, మొగిలిచర్ల యంపిటిసి చల్లగుండ్ల గణేష్ పాల్గొన్నారు.

# ఎకరాకు 30 వేల నష్టపరిహారాన్ని అందించాలి

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**పెద్దవంగర, మార్చి 20, (మనం న్యూస్) :** అకాల వర్షాల వల్ల అన్ని రకాల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎకరాకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు, సోమవారం రోజున మండలంలోని ఎల్బీ తండా, రేఖ్య తండ, పోచారం గ్రామాల్లో పర్యటించిన శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంటలు చేతికందే సమయానికి అకాల వర్షం నిండా ముంచిందని, రైతులు ఎన్నడూ లేనంతగా తీవ్రంగా నష్టపోయారని ఆవేదనను వ్యక్తం చేశారు, తీవ్ర బాధలో ఉన్న రైతులను పరామర్శించడానికి సీఎం కేసీఆర్ రాకపోవడం సిగ్గుచేటని, తన కూతురు కవిత పై ఉన్న శ్రద్ధ రాష్ట్ర రైతులపై లేదని వ్యంగస్త్రాలు సంధించారు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు, రాబోయేది బిజెపి ప్రభుత్వం అని రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఊరుకోబోమని కచ్చితంగా ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందని సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఒద్దిరాజు రామచంద్ర రావు, రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, నియోజకవర్గం జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు, కార్యదర్శి వడ్డకొత్తపల్లి ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, నాయకులు లక్ష్మయ్య, పల్లె కుమార్, కళావతి, సోమయ్య, రవి శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.